ఈనాడు
నల్గొండ
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

భూ దస్త్రాల ప్రక్షాళనే ధ్యేయం!



నేడు ప్రగతి భవన్‌లో అధికారులతో సీఎం సమావేశం

హాజరుకానున్న మూడు జిల్లాల కలెక్టర్లు, జేసీలు, ఆర్డీవోలు

ఈనాడు, నల్గొండ

భూ రికార్డుల ప్రక్షాళన, పట్టాదారు పాసుపుస్తకాల్లో మార్పులు, రిజిస్ట్రేషన్లలో సంస్కరణలు, క్షేత్రస్థాయిలో పారదర్శకంగా రికార్డుల నిర్వహణ, పహాణీల్లో అక్కర్లేని వివరాల తగ్గింపే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతిభవన్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల కలెక్టర్లు గౌరవ్ ఉప్పల్, సురేంద్రమోహన్, అనితా రామచంద్రన్‌తో పాటూ మూడు జిల్లాల జేసీలు నారాయణరెడ్డి, సంజీవరెడ్డి, రవినాయక్‌లు హాజరుకానున్నారు. రెవిన్యూ యంత్రాంగానికి జిల్లా స్థాయిలో కార్యనిర్వాహకంగా బాధ్యత వహించేది సంయుక్త కలెక్టర్లు (జేసీ) కావడంతో ఈ రికార్డుల సవరణ క్రతువులో వీరే కీలకం కానున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి రైతు సమన్వయ సమితీలను నియామకం చేయనున్న దృష్ట్యా వారితో సమన్వయం సాధించి ఈ రికార్డుల సవరణ క్రతువును ఒక పద్ధతి ప్రకారం చేయాల్సి ఉంటుంది. ఈ దిశగా జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఈ సమావేశంలో దిశానిర్దేశం చేస్తారని సమాచారం.

తొలిసారి ఆర్డీవోలు... వచ్చే ఖరీఫ్ నుంచి అన్నదాతలకు ఎకరాకు రూ.4వేల పెట్టుబడి పంపిణీ పథకాన్ని పారదర్శకంగా, పక్కాగా అమలు చేయాలంటే క్షేత్రస్థాయి రెవిన్యూ అధికారులే (మిగతా 7లో)

అటు తగ్గింపు.. ఇటు పెంపు

★ జిల్లా దాహం తీర్చేందుకు ఏఎమ్మార్పీ నుంచి ఉదయసముద్రానికి నీటి విడుదల 11లో



మేరావత్ లక్ష్మణ్ మృతదేహం

గువ్వల గుట్టలో మరో ప్రాణం పోయింది

ఈనాడు నల్గొండ - న్యూస్‌టుడే, చందంపేట:

నాగార్జునసాగర్ జలాశయానికి తలాపునే ఉన్నా తాగడానికి రక్షిత జలాలు లేక చందంపేట మండలం గువ్వలగుట్ట తండా వాసులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇక్కడి గ్రామస్థులు పలువురు మూత్రపిండాల వ్యాధితో అకాల మృతి చెందుతున్నారు. ఈ విషయాన్ని 'ఈనాడు-ఈటీవీ' బృందం వెలుగులోకి తీసుకొచ్చింది. 'ఈనాడు' ప్రధాన సంచికలో 'గువ్వలగుట్ట.. రోగాల పుట్ట' శీర్షికన ఈ ఏడాది మార్చి 16న కథనం ప్రచురించింది. తర్వాత వరుస కథనాలు ఇచ్చింది. అప్పట్లో ఈ కథనాలకు స్పందించిన అధికారులు ఈ గ్రామంలో ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు నిర్ణయించారు. కొన్ని రోజుల తర్వాత అధికారులు దీనిపై దృష్టి (మిగతా 7లో)

☛ తండాను సందర్శించిన ప్రభుత్వ అధికారులు

☛ నమూనాల సేకరణకూ నీళ్లు కరవు



ఈనాడు ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనం



జనవరి నాటికి ఇంటింటికీ నీరు

మూడు జిల్లాల సమీక్ష సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట: ఎట్టి పరిస్థితుల్లో జనవరి మొదటికి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాల్సిందేనని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. అందుకనుగుణంగా పాలనాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా పాలానాధికారి కార్యాలయంలో యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల కలెక్టర్లు అనితా రామచంద్రన్, సురేంద్రమోహన్, గౌరవ్ ఉప్పల్ జేసీలు, రవినాయక్, (మిగతా 7లో)



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి, పాల్గొన్న కలెక్టర్లు అనితా రామచంద్రన్, సురేంద్ర మోహన్, గౌరవ్ ఉప్పల్









ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య


గోపాల్ మృతదేహం

గుర్రంపోడు, న్యూస్‌టుడే: గుర్రంపోడుకు గ్రామానికి చెందిన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం సాయంత్రం ఇంట్లోంచి బయటికి వెళ్లిన తూరుపాటి గోపాల్(23) అనే యువకుడు పెట్రోల్‌బంక్ వెనుక ఏఎమ్మార్పీ కెనాల్ పక్కన చెట్టుకు ఉరి వేసుకున్నట్లు మంగళవారం ఉదయం గుర్తించారు. నరాల సంబంధ బలహీనత వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చుని, పెళ్లి జరిగితే సమస్యలు వస్తాయని భావించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి సోమయ్య పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కుమారుడు గోపాల్‌కు వివాహం చేద్దామని సంబంధం చూసి వచ్చామని, త్వరలో పెళ్లి చేద్దామని భావించామని ఇంతలోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గుర్రంపోడు ఎస్‌ఐ క్రాంతికుమార్ వెల్లడించారు.

'చలకాని'కి మాతృ వియోగం

కొప్పోలు(కేతేపల్లి),న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కేతేపల్లి మండలంలోని కొప్పోలుకి చెందిన చలకాని వెంకన్నయాదవ్ తల్లి చలకాని లింగమ్మ (95) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆమె మృతదేహంపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జసుందర్, చిమట వెంకన్న, కొప్పోలు సర్పంచి కె.వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు వి.వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పిల్లర్ గుంతలో పడి బాలుడు మృతి

కల్వేలపాలెం(మాడ్గులపల్లి), న్యూస్‌టుడే: పిల్లర్ నిర్మించడానికి తీసిన గుంతలో పడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం కల్వేలపాలేనికి చెందిన చిట్యాల మధు, రూప దంపతులు ఆరు నెలలుగా హైదరాబాద్‌లోని ఒక భవన నిర్మాణంలో కూలీ పనులు చేస్తున్నారు. యథావిధిగా బుధవారం పనిలో నిమగ్నమై ఉండగా అక్కడే ఆడుకుంటున్న వారి పెద్ద కుమారుడు దీపక్(4) పిల్లర్ నిర్మించడానికి తీసిన గుంతలో పడి మృతి చెందారు. ఇది గమనించని తల్లిదండ్రులు చుట్టుపక్కల ఎంత వెతికినా కనిపించకపోవడంతో అక్కడే ఏర్పాటు చేసిన నిఘానేత్రాలు (సీసీ కెమెరాలు) ద్వారా పరిశీలించగా గుంతవైపు వెళ్లినట్లు కనిపించింది. వెంటనే గుంతలోని నీటిని మోటార్ ద్వారా బయటకు పంపించగా బాలుడు శవమై తేలాడు. అల్లారు ముద్దుగా అక్కడే ఆడుకుంటున్న చిన్నారి అంతలోనే విగతజీవిగా కన్పించడంతో తల్లిదండ్రుల కంటతడిని ఆపడం ఎవరితరం కాలేదు. అక్కడి నుంచి వెంటనే స్వగ్రామం కల్వేలపాలెం తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

రైలు పట్టాలపై కానిస్టేబుల్ ఆత్మహత్య

మిర్యాలగూడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మిర్యాలగూడ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ట్రాఫిక్ కానిస్టేబుల్ తంగెళ్లపల్లి శ్రీనివాసాచారి (49) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసింది.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సాయిఈశ్వర్‌గౌడ్, ఎస్సై సర్దార్‌నాయక్

రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ పట్టణానికి చెందిన తంగెళ్లపల్లి శ్రీనివాసాచారి పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. తిప్పర్తిలో పనిచేసిన ఆయన రెండు నెలల క్రితము మిర్యాలగూడ ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీపై వచ్చాడు.

అనారోగ్య సమస్యలే కారణమని లేఖ

భార్య రాధిక, సంతానం భార్గవి, ప్రణీత్‌తో కలిసి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన బుధవారం ఉదయం రైలు పట్టాలపై మృతి చెంది ఉన్నాడు. ఆయన జేబులో ఆత్మహత్యకు సంబంధించి లేఖ లభించింది. అనారోగ్య కారణాలతో ఆత్మహత్యకు



మృతుడి జేబులో లభించిన గుర్తింపు కార్డు


శ్రీనివాసాచారి రాసిన ఆత్మహత్య లేఖ

పాల్పడుతున్నట్లు, తన చావుకు ఎవరూ కారణం కాదంటూ అందులో రాసి ఉంచారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ సురభి రాంగోపాల్‌రావు, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సైలు సర్దార్‌నాయక్, విజయకుమార్, ప్రసాదరావు, రామాంజనేయులు, ఇఫ్తకర్ అహ్మద్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతదేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

11మందిపై పిచ్చికుక్క దాడి

నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి బాధితుల తరలింపు


చెర్వుగట్టులో గ్రామస్థులతో వివరాలు తెలుసుకుంటున్న వైద్యులు

చెర్వుగట్టు(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: చెర్వుగట్టులో బుధవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసి 11 మందిపై దాడి చేసింది. వీరితో పాటుగా బర్రెలు, మేకలపై సైతం దాడి చేసింది. దాడిలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం సమయంలో పిచ్చికుక్క ఒకరి వెంట మరొకరిని గాయపరుస్తుండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. గాయపడిన వారిలో దైవదర్శనానికి వచ్చిన వారు ఉండటం గమనార్హం. దాడిలో గ్రామానికి చెందిన కట్ట అంబిక, గౌరిదేవి, లక్ష్మయ్య, మల్గ శంకరమ్మ, కూకుట్ల యాదయ్య, అంతయ్య, దేవర అండాలు(మిర్యాలగూడెం), కుక్కల నర్సింహ, భాలెం సైదులు, కప్పల భాగ్యమ్మ, లింగస్వామిలున్నారు. ఇందులో గౌరిదేవి లక్ష్మయ్యకు మొహంపై కరవడంతో అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. వెంటనే గ్రామస్థులు దాడిచేసి కుక్కను చంపేశారు. దీంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే...

చెర్వుగట్టులో బుధవారం మధ్యాహ్నం పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. వారి వెంట ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఉన్నారు.

● గ్రామంలో కుక్కదాడి చేసిన అనంతరం నార్కట్‌పల్లి ప్రభుత్వాసుపత్రి వైద్యులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దాడిలో గాయపడి గ్రామంలో ఉన్నటువంటి వారికి చికిత్స అందించారు.


నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మహిళ బలవన్మరణం


రూప మృతదేహం

తిప్పర్తి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిప్పర్తి మండలం జంగారెడ్డిగూడేనికి చెందిన మైనం చిన్న మల్లయ్య కూతురు మైనం రూపను కేతెపల్లి మండలం, కొర్లపహాడ్‌కు చెందిన బొల్లం శ్రీకాంత్‌కు అయిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. కొంతకాలంగా భార్యాభర్తల నడుమ వరకట్నంపై ఘర్షణలు జరుగుతున్నాయి. ఇదే విషయమై పెద్ద మనుషుల సమక్షంలో పలుసార్లు పంచాయితీలు నిర్వహించారు. భర్త వేధింపులతో వారం క్రితం బొల్లం రూప(30) తన తల్లిగారింటికి వచ్చారు. ఈనెల 27న శ్రీకాంత్ జంగారెడ్డిగూడెం వచ్చారు. భార్య రూపతో ఘర్షణ పడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో మానసికంగా కుంగిపోయిన రూప బుధవారం తెల్లవారుజామున ఇంట్లో దూలానికి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గమనించే సమయానికి రూప మృతిచెందారు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. తహసీల్దారు పందిరి వెంకటేశ్వరమూర్తి శవ పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో హైదరాబాద్‌లోని బాలాజీనగర్‌కు చెందిన వజ్జ మల్లేష్(75) బుధవారం గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్సై అచ్యుతం తెలిపారు. మల్లేష్‌కు మానసిక స్థితి సక్రమంగా లేదని అతడి బంధవులు తెలిపినట్లు ఎస్సై చెప్పారు.

పెట్రోల్‌లో కల్తీపై బాధితుల ఆందోళన

☛ తహసీల్దార్‌కు ఫిర్యాదు


పెట్రోల్‌లో నీళ్లు వచ్చాయని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు చూపిస్తున్న బాధితుడు

దేవరకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ముదిగొండ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న మంజునాథ పెట్రోల్‌బంకులో పెట్రోల్‌లో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన మహ్మద్ షబ్బీర్, డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మహ్మద్ దుర్వేష్ ద్విచక్ర వాహనంపై వచ్చి స్థానిక మంజునాథ పెట్రోల్‌బంక్‌లో రూ.530 పెట్రోల్ పోయించుకున్నారు. వాహనాన్ని స్టార్ట్ చేస్తే కాలేదు. దీంతో ఆందోళనకు గురైన వారు వాహనాన్ని నిశితంగా పరిశీలించారు. చివరికి కింది భాగంలో పూర్తిగా నీళ్లు రావడంతో బాధితులు బంక్ నిర్వాహకుడితో వాగ్వాదానికి దిగారు. వాహనం నుంచి పెట్రోల్‌ను సీసాలోకి తీసుకొని దేవరకొండ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడే ఉన్న తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సమస్యను వివరించి కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు వెంటనే బంకులో తనిఖీ నిర్వహించారు. ఆ బంకు నుంచి కొంత పెట్రోల్‌ను తీసుకొని పరీక్షల నిమిత్తం ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తహసీల్దారు తెలిపారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	87-00	90-00
రిటైల్	102-00	105-00
డ్రెస్డ్	143-00	152-00
స్కిన్‌లెస్	168-00	179-00

ప్రోత్సాహకానికి పాడి రైతుల పోరాటం

❖ నేడు నిరసన ప్రదర్శన ❖ లీటరు పాలకు రూ.4 అదనంగా ఇవ్వాలని డిమాండ్

భువనగిరి పట్టణం, న్యూస్‌టుడే: పాలసేకరణపై ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నల్గొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార యూనియన్‌లోని రైతులు పోరుబాట పట్టారు. విజయ డెయిరీ రైతులకు రూ.4 ప్రోత్సాహకంగా చెల్లిస్తోంది. తమకు కూడా ఈ తరహాలోనే రూ.4 ప్రోత్సాహకం ఇవ్వాలని గత కొద్ది నెలలుగా 'నార్మూల్' పాడిరైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పాడిరైతు సంఘాల అధ్యక్షుల మద్దతును కూడగట్టారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు గురువారం భువనగిరిలో నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు. రెండు పూర్వ జిల్లాలకు పరిమితమైన నార్మూల్ కార్యకలాపాలు ప్రస్తుతం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు పరిమితమైంది. నార్మూల్ పరిధిలో 648 పాలసేకరణ కేంద్రాలు ఉన్నాయి. యూనియన్‌కు చెందిన 25 పాలశీతలీకరణ కేంద్రాల ద్వారా ఆయా సంఘాల నుంచి నిత్యం మదర్ డెయిరీకి 1.50 లక్షల లీటర్ల పాలు తరలిస్తుంటారు. యూనియన్‌లో 60వేల మంది పాడిరైతులు సభ్యులుగా ఉన్నారు. తాము నాణ్యత ప్రమాణాల మేరకు పాలును పోస్తున్నప్పటికీ గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని పాడిరైతులు గత కొంత కాలంగా చెబుతున్నారు. నిర్ణయించిన ధరకు లీటరుకు రూ.2 కోత విధిస్తుండటంతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీజన్‌లో లీటర్‌పై రూ. 4 ప్రోత్సాహకం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నార్మూల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విజయ డెయిరీ కూడా పాలను సేకరిస్తుండటంతో మదర్ డెయిరీ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


భువనగిరి పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రం

మదర్ డెయిరీ చెల్లిస్తున్న ధర

పాలు	వెన్నశాతం	చెల్లిస్తున్న ధర లీ.కు
ఆవు	3.0	26.00
ఆవు	3.5	27.50
ఆవు	4.5	29.85
గేదె	5.0	30.00
గేదె	6.0	38.00

విజయ డెయిరీ దళారుల ప్రమేయం...

విజయ డెయిరీ ఈ ప్రాంతంలో గత మూడేళ్లుగా పాల సేకరణ చేపడుతోంది. డెయిరీకి యాదగిరిగుట్ట, వలిగొండ, బొమ్మలరామారం మండల కేంద్రాల్లో బల్క్ కూలర్ కేంద్రాలు ఉన్నాయి. ఈ డెయిరీకి పాల సంఘాలు లేవు. పాలను సొసైటీల ద్వారా నేరుగా సేకరించకుండా ఏజెంట్ల ద్వారా సేకరిస్తున్నారు. లీటర్ పాలకు రూ.4 ప్రోత్సాహకాన్ని ఇస్తూ వారి ఉత్పత్తిదారులకు చేయూత ఇస్తుండటంతో తాము నష్టపోవాల్సి వస్తుందని నార్మూల్ సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజయ డెయిరీ ఇస్తున్న ప్రోత్సాహకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడంతో దళారులు కాజేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విజయ డెయిరీ తమకు అవసరమగు పాలసేకరణనకై ఇతర రాష్ట్రాల నుంచి పాలను కొనుగోలు చేస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసే బదులు తమ యూనియన్ ద్వారా కొనుగోలు చేస్తే తమకు రూ.4 ప్రోత్సాహకం దక్కుతుందని నార్మూల్ సంఘం సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. ఇక తిరుమల, జెర్సీ, హెరిటేజ్ వంటి ప్రైవేట్ డెయిరీలు ఆవుపాలు లీటరకు రూ.30కి కొనుగోలు చేస్తున్నాయని తమకు మదర్ డెయిరీ మాత్రం రూ.27 చెల్లిస్తోందని ఉత్పత్తిదారులు వాపోతున్నారు.

నార్మూల్ రైతులకు రాయితీ ఇవ్వాలి

భువనగిరి, న్యూస్‌టుడే: విజయ డెయిరీ పాడి రైతులకు అందిస్తున్నట్లుగా నార్మూల్ (మదర్ డెయిరీ) పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకం అందించాలని నార్మూల్ ఛైర్మన్ గుత్త జితేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు డైరెక్టర్లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విజయ డెయిరీ రైతుల నుంచి సేకరించిన పాలకు లీటర్‌కు రూ.4 చొప్పున ముఖ్యమంత్రి ప్రోత్సాహకాన్ని అమలు చేస్తున్నారు. తమ డెయిరీ రైతులకు ఈ ప్రోత్సాహకాన్ని ఇవ్వకపోవడం వల్ల రెండు డెయిరీల మధ్య పోటీ ఏర్పడటమే కాకుండా నార్మూల్ పరిధిలోని 55 వేల మంది రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో రెండు యూనియన్ల మధ్య ఈ వ్యత్యాసంతో నెలకొన్న పోటీని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఛైర్మన్ జితేందర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో తెలిపారు. ఆయన వెంట పాలకవర్గం సభ్యులు శ్రీశైలం, కృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, బిక్షపతి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకర్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పూలమ్మ, జయశ్రీ, మేనేజింగ్ డైరెక్టర్ రమేశ్ ఉన్నారు.


రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నార్మూల్ ఛైర్మన్ జితేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు

లీటర్‌కు రూ.4 ప్రోత్సాహకం ఇవ్వాలి

కాయితి వెంకట్‌రెడ్డి, పాల ఉత్పత్తిదారుల సంఘాల ఫోరం అధ్యక్షుడు

మదర్ డెయిరీ రైతులకు లీటర్ పాలపై రూ.4 ప్రోత్సాహకం ఇవ్వాలి. విజయ డెయరీ ఇస్తున్న తరహాలోనే ప్రోత్సాహకం ఇవ్వాలని కోరినప్పటికీ ప్రభుత్వ స్పందించకపోవడంతో పాడిరైతులు నష్టపోతున్నారు. నాణ్యత ప్రమాణాల మేరకు పాలను పోస్తున్నప్పటికీ గిట్టుబాటు ధర లభించడం లేదు. విజయ డెయిరీ రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకం దుర్వినియోగం అవుతుంది. కమీషన్ ఏజెంట్లు, పాలవ్యాపారులు పాలను సేకరించి విజయ డెయిరీకి పోస్తూ ప్రోత్సాహకం కాజేస్తున్నారు. మాక్స్ చట్టం కింద కార్యకలాపాలు నిర్వహిస్తున్న మదర్ డెయిరీని ప్రోత్సహించి ఆదుకోవాలి.

మదర్ డెయిరీ నుంచే పాలను కొనుగోలు చేయాలి



పడమటి పావని, పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షురాలు, మర్యాల

ఇతర రాష్ట్రాల నుంచి పాలను కొనుగోలు చేస్తున్న విజయ డెయిరీ నార్మూల్ నుంచే కొనుగోలు చేయాలి. నార్మూల్ పరిధిలో విజయ డెయిరీ పాల సేకరణను నిషేధించాలి. పాడిపరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులను ప్రోత్సహిస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. సీజన్‌లో అధికంగా ఉత్పత్తి అవుతున్న పాలను మదర్ డెయిరీ పాల పౌడర్‌ను తయారు చేస్తుండటంతో భారం పడుతోంది. ప్రైవేట్ డెయిరీలు చెల్లిస్తున్న ధరను మదర్ డెయిరీ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం

వ్యకాసం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య


అసైన్డ్ భూముల ఆక్రమణను నిరసిస్తూ ఎర్రజెండాలు పాతుతున్న వ్యకాసం నాయకులు

వెలిమినేడు(చిట్యాల),న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వ్యకాస కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడులోని ప్రతిపాదిత డేరా సచ్చా సౌదా ఆశ్రమం స్థలాల్లో అసైన్డ్ భూములను కూడా కలిపి ప్రహరీ నిర్మించారని, అసైన్డ్ భూములను నిర్ధారించి వాటిని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ సంఘం ఆధ్వర్యంలో ఆశ్రమ భూములను బుధవారం సందర్శించి అందులో ఎర్రజెండాలు నాటారు. ఆశ్రమ ప్రహరీ వెంట ఏర్పాటు చేసిన వివాదాస్పద గురువు రాంరహీంసింగ్‌కు చెందిన ఫ్లెక్సీలను నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ గ్రామంలో రాంకీ వ్యవహారం ఎటూ తేలకముందే డేరా భూముల వ్యవహారం వెలుగులోకి రావడం ప్రభుత్వ రెవెన్యూ అధికారుల వ్యవహార తీరుకు అద్దం పడుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకుని ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతామన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, ఆర్.వెంకటరాములు, కార్యదర్శి నారి అయిలయ్య, ప్రజాసంఘాల జిల్లా నాయకులు మామిడి సర్వయ్య, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, కత్తుల లింగస్వామి, బొప్పని పద్మ, ఎంపీటీసీ సభ్యులు నెలికంటి నర్సింహ, అరూరి శ్రీను పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ కార్యాలయం జప్తు

బాధితుల పరిహారం కోసం కోర్టు ఆదేశం


ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ కార్యాలయంలో జప్తు వివరాలను వెల్లడిస్తున్న కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: ప్రభుత్వానికి భూమి విక్రయించి పాతికేళ్లు దాటినా బాధితులకు పరిహారం చెల్లించకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ కార్యాలయాన్ని జప్తు చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. తహసీల్దారు, బాధితులు తెలిపిన ప్రకారం.. మండలంలోని పాతర్లపహాడ్‌కు చెందిన కట్టెకోల యాదగిరిరావు, విద్యాసాగర్‌రావు, నర్సింహారావుకు చెందిన సర్వే నంబర్లు 386, 387 పరిధిలో ఉన్న 4.20 ఎకరాల భూమిని 1992లో బలహీన వర్గాల ఇళ్ల స్థలాల కోసం అప్పటి ప్రభుత్వానికి విక్రయించారు. ప్రభుత్వం నుంచి వారికి పరిహారం మాత్రం అందలేదు. దీంతో బాధితులు 1996లో పరిహారం కోసం సూర్యాపేట కోర్టును ఆశ్రయించారు. 2004లో కోర్టు బాధితులకు పరిహారం కింద రూ.7,35,574 చెల్లించాలని తీర్పిచ్చింది. నేటికీ పరిహారం అందకపోవడంతో సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శారదాదేవి ఇటీవల ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ కార్యాలయాన్ని పరిహారం కింద జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం కోర్డు క్షేతస్థాయి అధికారి(ఫీల్డ్ అసిస్టెంట్) ప్రభాకర్‌రెడ్డి బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, కుర్చీలు, బీరువాలు, తెలుగు, ఆంగ్లం టైపు మిషన్లు, సీలింగ్ ఫ్యాన్లు, తదితర కార్యాలయ సామగ్రిని జప్తు చేశారు. వాటి రక్షణకు డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాలరావుకు అప్పగించారు. తహసీల్దార్ సీహెచ్.వెంకటేశ్వర్లు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బాధితులకు డబ్బులు చెల్లించేందుకు ప్రభుత్వానికి లేఖ రాస్తామని వివరించారు.

ఖిల్లా పర్యాటక కేంద్ర అభివృద్ధికి మోక్షం

❖ రూ.కోటి నిధులతో పనులు ప్రారంభించనున్న ఎంపీ, ఎమ్మెల్యే
❖ 'ఈనాడు' కథనానికి స్పందన

దేవరకొండ, న్యూస్‌టుడే: రేచర్ల వంశీయులు 13వ శతాబ్దంలో పాలించిన దేవరకొండ ఖిల్లాదుర్గం పర్యాటక కేంద్ర పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గతేడాది ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. ప్రధాన ద్వారం నుంచి మెట్ల వరకు రూ.50 లక్షలతో సీసీ రహదారి, మెట్ల భాగం నుంచి దేవాలయం వరకు రూ. 50 లక్షలతో చేపట్టే మరమ్మతులకు ఆర్అండ్‌బీ శాఖ ఇటీవల టెండర్లు పూర్తిచేసింది. కానీ, పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ నెల 1న 'ఈనాడు' మినీలో 'ఖిల్లా పర్యాటకానికి మోక్షమెప్పుడో' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు పనుల ప్రారంభానికి శిలాఫలకాన్ని ఆర్అండ్‌బీ డీఈ ఖాజన్‌గౌడ్ బుధవారం ఏర్పాటు చేయించారు. గురువారం ఎంపీ, ఎమ్మెల్యేలతో పనులు ప్రారంభించనున్నామని పేర్కొన్నారు.


ఖిల్లాలో శిలాఫలక నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక నాయకులు

మునుగోడు

కొనసాగుతున్న బైండోవర్లు

చండూరు, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని మద్యం గొలుసు దుకాణాదారుల బైండోవర్లు కొనసాగుతున్నాయి. బుధవారం ప్రధాన రహదారి వెంట మద్యం విక్రయిస్తున్న గొలుసు దుకాణాదారులను ముగ్గురిని చండూరు ఎస్సై భాస్కర్‌రెడ్డి బైండోవర్ చేశారు. బైండోవర్ చేసిన వారిని తహసీల్దారు ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.

అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పల గ్రామంలో 2013-14లో అతి వృష్టి కారణంగా ప్రభుత్వం చెల్లించిన నష్టపరిహారం చెల్లింపులో అక్రమాలు జరిగాయని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లుగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు వసంత్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శ్రీశైలంలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్త వార్తలు

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రులలో కు.ని. శస్త్రచికిత్సలను పెంచాలని భానుప్రసాద్‌నాయక్ అన్నారు. బుధవారం నాంపల్లి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధికి రూ.1.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, వైద్యులు ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. సమావేశానికి ఎంపీపీ దండిగ నాగమణి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో హన్మంతప్రసాద్, తహసీల్దార్ హుస్సేన్, వైద్యాధికారి వినోద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మునుగోడు, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్‌లో లబ్ధిదారుడు అర్హునిగా ఎంపిక చేసిన బ్యాంకు వారు రుణం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం మునుగోడు మండలంలోని చల్మెడకి చెందిన గాదెపాక సైదులు ఆ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిరసన వ్యక్తం చేశాడు. వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది సైదులుతో మాట్లాడి స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి తీసుకు వచ్చారు. ఎంపీడీవో సీతాకుమారి సైదులుకు నచ్చజెప్పి బ్యాంకు అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు.

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ కోరారు. ఆ సంఘం 82వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నాంపల్లిలో సంఘం జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలిలా ఉన్నాయి. గతేడాది పాఠశాలకు మంజూరైన నిధులను దుర్వినియోగం చేయడంతో విచారణ జరిపిన ఎంఈవో డీఈవోకు నివేదిక సమర్పించారు. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈవో సుధాకర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు.

మునుగోడు,న్యూస్‌టుడే: చర్లగూడెం రిజర్వాయర్‌కు పాత వేబిల్లుతో అక్రమంగా శాలిగౌరారం మూసీ వాగు నుంచి ఇసుకను నింపుకొని రెండు లారీలలో మునుగోడు మీదుగా తరలిస్తుండగా బుధవారం తెల్లవారు జామునా పోలీసులకు పట్టుబడ్డాయి. పట్టుబడిన ఇసుక లారీలను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాములు తెలిపారు.

చండూరు, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చాక అమరవీరుల త్యాగాలను, ఉద్యమ కారులను మరిచిపోయిన సీఎంకు, తెరాస ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని భాజపా అసెంబ్లీ కన్వీనర్ మంచుకొండ రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నేలపట్ల (చౌటుప్పల్ గ్రామీణం) : గ్రామంలోని పలు కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు లేక మురుగునీరు వీధుల్లోనే ప్రవహిస్తోంది. గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఈ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పంతంగి (చౌటుప్పల్ గ్రామీణం): గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఇది ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు పరిశీలించి వెలుతున్నారే తప్పా కూల్చివేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

డీ భీమనపల్లి (మర్రిగూడ): గ్రామానికి ఇటీవల రద్దైన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తెరటుపల్లి(చండూరు) : తెరటుపల్లిలో కోతుల బెడద తీవ్రంగా పట్టుకుందని కోతులు పత్తి చేనుల మీద పడి నష్టపరచటంతో పాటు, గ్రామంలో తిరుగుతూ మనుషుల మీద దాడులు చేస్తున్నాయని అధికారులు గ్రామాన్ని కోతుల బెడద నుంచి రక్షించాలని గ్రామ సర్పంచి రాములమ్మ బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి:	లై
శ్రీనివాస:	అర్జున్‌రెడ్డి

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



నారాయణపురంలో గణపతి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శాసనమండలి సభ్యుడు కర్నె ప్రభాకర్ అన్నారు. చౌటుప్పల్ విశ్వకర్మ కాలనీలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి బుధవారం ఆయన పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచి బొంగు లావణ్య పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బొల్లోజు రవికుమారాచారి, గౌరవాధ్యక్షుడు బ్రహ్మాచారి, శంకరాచారి, రామాచారి, భిక్షమాచారి, భూషణం, శ్రీను, వెంకటరమణ, రాజుచారి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని గ్రామాల్లో గణపతి పూజలను భక్తులు నిర్వహించారు. స్థానిక మార్కండేయ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథునికి భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కర్నాటి పెద పాపయ్య, రాధాకృష్ణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం, పీపల్‌పహాడ్ (చౌటుప్పల్ గ్రామీణం), న్యూస్‌టుడే: పీపల్‌పహాడ్‌లో భారతమాత యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని విగ్రహం వద్ద చౌటుప్పల్ పోలీస్‌ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ పూజలు నిర్వహించారు. కొయ్యలగూడెంలో శివాలయం వద్ద ఆదర్శ యువజన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కొండ యాదగిరి, ఉప సర్పంచులు తాళ్ల యాదగిరిగౌడ్, పొట్టబత్తిని యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో వాడవాడలా గణేశ్ నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. బంగారుగడ్డలోని ఆదర్శ యువజన ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్ పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ.హన్ను భాయ్, వార్డు సభ్యుడు బాబాషరీఫ్ పాల్గొన్నారు.



అయ్యప్పనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న కాలనీ మహిళలు.

చండూరు, న్యూస్‌టుడే: గణనాథుల పూజలను మండలంలో నిర్వహిస్తున్నారు. బుధవారం అయ్యప్పనగర్‌లో నిర్వహించిన పూజలో రైతుసంఘం నాయకుడు పగిళ్ల భిక్షం దంపతులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు. స్థానిక శివాలయంలో చెనగాని కిరణ్ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వార్డు సభ్యుడు పున్నధర్మేందర్, బీమనపల్లి శేఖర్, మొగుదాల దశరథ, వెంకన్న, రవి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: నారాయణపురం మండల వ్యాప్తంగా గణనాథుల వద్ద పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. బుధవారం కంకణాలగూడెంలో ఎంపీటీసీ కరంటోతు విజయలక్ష్మి, రాందాసు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో రామ్‌సేన యువజన ఆధ్వర్యంలో పూజలు నిర్వహించన అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు.

నిధుల మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుగౌడ్

మర్రిగూడ, న్యూస్‌టుడే: మర్రిగూడ 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేసిందని ఎంపీపీ అనంతరాజుగౌడ్ తెలిపారు. బుధవారం ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంజూరైన నిధులతో కొత్తగా కొనుగోలు చేయాల్సిన వస్తువులపై చర్చించారు. నిధులపట్ల ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆసుపత్రిలో కు.ని. శస్త్రచికిత్సల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు మేథరి యాదయ్య, సర్పంచి మాస నీలిమ, వైస్ ఎంపీపీ గ్యార నర్సింహ్మా, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో రామకృష్ణశర్మ, వైద్యాధికారి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వైద్యాధికారిగా సుమన్: ఇటీవల మర్రిగూడ ఆసుపత్రి వైద్యాధికారి రఘునాథ్ సస్పెండ్ కావడంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సుమన్‌కు వైద్యాధికారిగా బాధ్యతలు అప్పగించారు. ఆ మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి నుంచి బుధవారం ఉత్తర్వులు అందాయి.

పింఛన్ దినం విజయవంతం చేయాలి



మండల విద్యా వనరుల కేంద్రంలో గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మునుగోడు, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 1ని పింఛన్ విద్రోహదినంను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో పింఛన్ విద్రోహదినంకు సంబంధించిన గోడపత్రికను ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు నటరాజ్, యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్, రాంప్రసాద్, ఈసరాపు యాదయ్య, పాల్గొన్నారు.

తంగడపల్లి(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: సెప్టెంబరు 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవుకు పిలుపునిచ్చారు. బుధవారం తంగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సెలవును మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌కు వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు టి.శ్రీనివాసులు మాట్లాడారు. తనతో పాటు ఉపాధ్యాయులు కె.శ్వేత, ఎన్.రమేష్ సెలవు పత్రాలను అందజేసినట్టు చెప్పారు.

ధర్నాను జయప్రదం చేయాలి: సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మోటె సత్తయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపేందర్‌జీ, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, మాధవరెడ్డి, నాయకులు సత్యానారాయణరావు, దశరథ, రవీందర్‌రెడ్డి, నాగమణి, విజయమ్మ, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకనటలో కోరారు.

టీకాలు వేయించుకోవాలి

తంగడపల్లి(చౌటుప్పల్ గ్రామీణం), న్యూస్‌టుడే: తట్టు, రుబెల్లా వ్యాధులకు నివారణకు ప్రతి విద్యార్థి టీకాను వేయించుకోవాలని సర్పంచి ఎం.దయాకరాచారి పేర్కొన్నారు. మండలంలోని తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకా టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ సూరిబాబు, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: వలిగొండ చౌరస్తా వద్ద రోడ్డు సమస్యను పరిష్కరించాలని కంఠమహేశ్వర కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. చౌటుప్పల్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీని కాలనీవాసులు కలిసి సమస్యను వివరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాలనీ కమిటీ అధ్యక్షుడు దర్శనపు యాదయ్య, కార్యదర్శి గుత్తా జితేందర్, తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన బద్ధం జంగయ్యకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.53 వేల చెక్కును బుధవారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచి ఏర్పుల అంజమ్మ అందజేశారు. సహకరించిన ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గోపమ్మ, రాములు, నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కైతాపురం(చౌటుప్పల్‌గ్రామీణం),న్యూస్‌టుడే: కైతాపురానికి చెందిన ఫక్కీరు యాదిరెడ్డి(60) చికిత్స పొందుతూ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. యాదిరెడ్డి ఈ నెల 27న కైతాపురం స్టేజీ వద్ద ద్విచక్రవాహణంపై జాతీయ రహదారిని దాటుతుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదిరెడ్డి తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. స్థానిక ఎస్సై చిల్లా సాయిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీఎఫ్‌టీ పూర్తికాల లైసెన్స్ ఇవ్వాలి


సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: టీఎఫ్‌టీ లైసెన్స్‌ను ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ కాకుండా పూర్తిస్థాయిలో లైసెన్స్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు వీరమల్ల యాదయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మల్లారెడ్డిగూడెంలో జరిగిన కల్లుగీత కార్మిక సహకారం సంఘం సమావేశంలో స్వామిగౌడ్ మాట్లాడారు. సత్తయ్య, పుల్లయ్య, యాదయ్య, దశరథ, కిష్టయ్య, నర్సింహ పాల్గొన్నాడు.

ఉపకార వేతనాలు మంజూరు చేయాలి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేసినా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందజేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని వైకాప మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రహీం షరీఫ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.



మునుగోడు



మునుగోడులో తెరాస పార్టీలో చేరిన పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తం రెడ్డి, అనుచరులు

రైతుల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండాలనేదే కేసీఆర్ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పద్మశాలి కాలనీలోని పద్మావతి ఫంక్షన్ హాలులో బుధవారం తెరాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతు సమన్వయ కమిటీలను గ్రామస్థాయిలో 15 మందితో, మండల కమిటీ 24 మందితో, జిల్లా కమిటీ 42 మందితో, రాష్ట్ర కమిటీ 31 మందితో నియామకం కానున్నాయని వివరించారు. సమావేశానికి జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచులు దయాకరాచారి, సుర్వి మల్లేశ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, మాచర్ల కృష్ణ, నందగిరి మహేశ్వరి, రైతు సంఘం మండల అధ్యక్షుడు కంది భూపాల్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు డీఆర్ రాము, నాయకులు ఊడుగు శ్రీనివాస్, ఖలీల్, మల్లేశ్, దామోదర్‌రెడ్డి, కొత్త పర్వతాలు, వెంకటేశ్, అయోధ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మునుగోడు: రైతే రాజు కావాలనే సంకల్పంతో కేసీఆర్ రైతు పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన తెరాస పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మి, తెరాస జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం, జిల్లా నాయకులు ఐతగోని లాలుబహుదూర్‌గౌడ్, దాడి శ్రీనివాస్‌రెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు నాగరాజుగౌడ్, మేడి యాదయ్య, పాల్గొన్నారు.

మునుగోడు: తెరాస పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తంరెడ్డితో పాటు పది మంది వార్డు సభ్యులుతో కలిపి దాదాపుగా 200 మంది కార్యకర్తలు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీలు మేకల భిక్షం, కర్నాటి స్వామి, వార్డు సభ్యులు, నాయకులు కొండోజు వెంకటచారి, చిలువేరు సుదర్శన్, యరసాని సైదులు, బొల్లం సైదులు, వనం సైదులు, రావిరాల కుమారస్వామి, మిర్యాల మధుకర్, బండారు పాండరి, బండారి మల్లేష్, బీసం నర్సింహ ఉన్నారు.

మునుగోడు: కస్తూర్బా పాఠశాలలో మౌలిక సదుపాయలను కల్పించి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన బాక్సులు, ప్లేట్లు, గ్లాసులను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మి, ఎంపీడీవో సీతాకుమారి, పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, ఎంపీటీసీ బొడ్డు నర్సింహగౌడ్, పాఠశాల ప్రత్యేకాధికారిణి సంధ్యారాణి, సీఈటీలు ఐతరాజు రేణుక, నన్నూరి వసంత, విజయ పాల్గొన్నారు.

అంకిరెడ్డిగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం): ప్రభుత్వం రాయితీపై గొర్రెలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అంకిరెడ్డిగూడెంలో బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే గొర్రెలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచులు సుర్వి మల్లేష్‌గౌడ్, ఎం.దయాకరాచారి, గొల్ల, కురమ జిల్లా ఐకాస ఛైర్మన్ గుండెబోయిన అయోధ్యయాదవ్, నాయకులు నల్ల గణేష్‌యాదవ్, భీమగోని మల్లేశంగౌడ్, మల్లయ్యయాదవ్, వెంకటేశ్‌యాదవ్, పాక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రైతులను ఆర్థికంగా పరిపుష్ఠిగా చేసేందుకే సమన్వయ కమిటీల ఏర్పాటు: ఎమ్మెల్యే

చండూరు, న్యూస్‌టుడే: కేసీఆర్ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగాని వెంకన్నగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ తోకల వెంకన్న, నాయకులు గుర్రం వెంకట్‌రెడ్డి, తిరందాసు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూనిర్వాసితుల ధర్నా

శివన్నగూడ (మర్రిగూడ), న్యూస్‌టుడే: చర్లగూడెం జలాశయం ముంపు బాధితులు పరిహారం కోసం చేస్తున్న ధర్నా బుధవారంతో ఏడోరోజుకు చేరింది. ఈ ధర్నాతో వారంరోజులుగా జలాశయం వద్ద పనులు నిలిచిపోయాయి. గత వారం రోజులుగా ధర్నా చేస్తున్నా తమ సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పష్టమైన హామీ ఇస్తేనే ధర్నాను విరమిస్తామని రైతులు తెలిపారు. ఈ ధర్నాలో రైతులు, భూనిర్వాసితులు పాల్గొన్నారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే: చర్లగూడెం జలాశయం పరిధిలోని భూనిర్వాసితులు, రైతులకు పరిహారం చెల్లించాలని ఎంపీపీ అనంతరాజుగౌడ్, జడ్పీటీసీ మేథరి యాదయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ముంపు బాధితులకు హామీలిస్తున్నారే తప్పా ఎవరూ సమస్యకు పరిష్కారం చూపడంలేదన్నారు. ఈ విషయమై తెరాస నాయకులు స్పందించాలని వారు కోరారు.

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: డిండి జలాశయాల పరిధిలోని భూ నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని, రైతులకు సరైన న్యాయం జరుగుతుందని తెరాస రాష్ట్ర నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం వడ్డేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులను రెచ్చగొట్టి ప్రాజెక్టులను అడ్డుకోవడంతో దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అభివృద్ధికి నోచుకోవని, విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎంపీపీ దండిగ నాగమణి, సీహెచ్ గిరిబాబు, శ్రీనివాసరావు, ఎంపీటీసీ కళమ్మ, నర్సింహ్మా, హన్మంతాచారిలు ఆయనవెంట ఉన్నారు.



చర్లగూడెం జలాశయం పరిధిలో ధర్నా చేస్తున్న భూనిర్వాసితులు

క్రమబద్ధీకరించాలని వినతి

మర్రిగూడ, న్యూస్‌టుడే: మండల పరిధిలో వయోజన విద్యాశాఖలో పనిచేస్తున్న సాక్షరభారత్ మండల సమన్వయ, సహాయ సమన్వయకర్తల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం సిబ్బంది ఎంపీపీ అనంతరాజు గౌడ్, జడ్పీటీసీ మేథరి యాదయ్య, ఎంపీడీవో రామకృష్ణశర్మలకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన వారిని క్రమబద్ధీకరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. మండల సమన్వయకర్త సురేష్, సహాయ సమన్వయకర్తలు లింగయ్య, ఆనంద్, యాదమ్మ, ఇస్తారి తదితరులున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మునుగోడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ మేడి నాగలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు పథకం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వారందరికి సరైన వసతులు కల్పించాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో సీతాకుమారి, ఎంపీటీసీ సభ్యుడు జిట్టగోని యాదగిరి, మండల వైద్యాధికారులు శ్రీనివాసులు, నర్సింహగౌడ్, సీనియర్ ఆసిస్టెంట్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు పీఆర్టీయూ మద్దతు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: సెప్టెంబరు 1న జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాకు మద్దతు ప్రకటిస్తున్నట్టు పీఆర్టీయు రాష్ట్ర సహ అధ్యక్షుడు మోటె సత్తయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపేందర్‌జీ, చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, కార్యదర్శి కేఆర్ మాధవరెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో సరస్వతి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు, వివిధశాఖల అధికారులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో వెంకన్న, ఏపీఎం యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి


జై కేసారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: హరితహారంలో గీత కార్మికులందరు భాగస్వాములు కావాలని రామన్నపేట ఎక్సైజ్ సీఐ నాగలత పేర్కొన్నారు. మండలంలోని జై కేసారంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు ఎకరాల స్థలంలో 1500 తాటి, ఖర్జూర చెట్లను నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, గీత కార్మిక సంఘం నాయకులు టి.మల్లయ్య, మనోహర్, విష్ణు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతి

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సామూహికంగ సెలవు పెడుతున్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం నాంపల్లి ఎంఈవో గురువారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సంఘాలకు అతీతంగా ముందుకు రావాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గ్యార నర్సింహ కోరారు.

'రూర్బన్ క్లస్టర్'తో సమగ్రాభివృద్ధి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి భాజపా ప్రభుత్వం 'శ్యామప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్' అనే వినూత్న పథకాన్ని రూపొందించిందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలోని 300 గ్రామీణ క్లస్టర్లను ఎంపిక చేసుకుని మూడు విడతల్లో, మూడేళ్ల వ్యవధిలో పట్టణాల తరహాలో అభివృద్ధి చేసే ఈ పథకాన్ని మోదీ 2016 ఫిబ్రవరిలో ప్రారంభించారని మనోహర్‌రెడ్డి తెలిపారు. తాను ఇన్‌ఛార్జిగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలాన్ని రూర్బన్ క్లస్టర్‌గా ఎంపిక చేయాలని భాజపా రాష్ట్ర కమిటీ ద్వారా, కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, వెంకయ్యనాయుడుల ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ఆయన చెప్పారు. రూర్బన్ క్లస్టర్ పథకం అమలుతో ఆర్థికంగా, విద్యాపరంగా, సౌకర్యాల పరంగా సమగ్రాభివృద్ధి జరిగే అవకాశముంటుందని చెప్పారు. మండలానికి సంబంధించిన రూ.100 కోట్ల విలువైన పనులతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ పంపాల్సి ఉంటుందని, ఈ పథకాల ద్వారా అమలు చేయగా మిగిలిన వాటిని పూర్తి చేయడానికి రూ.30 కోట్ల వరకు క్రిటికల్ గ్యాప్ ఫండ్ కేంద్ర ప్రభుత్వం రూర్బన్ మిషన్ ద్వారా మంజూరు చేస్తుందని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే ఈ పథకంపై అవగాహన లేకుండా అంతా తానే చేసినట్టు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. విలేకరుల సమావేశంలో భాజపా రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షంగౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాయితి రమేశ్‌గౌడ్, భాజపా నాయకులు బాతరాజు సత్యం, వనం ధనుంజయ్య, మన్నె ప్రతాపరెడ్డి, బడుగు కృష్ణ, సురేందర్‌రెడ్డి, శంకర్, భాస్కరాచారి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి





నూతన వ్యవసాయ పద్ధతులను పాటించాలి

భువనగిరి, న్యూస్‌టుడే: రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు పొందేందుకు వ్యవసాయ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఏడీఏ రమేశ్‌బాబు కోరారు. ఆత్మ పథకంలో భాగంగా 'సంకల్పంతో కార్యసిద్ధి' కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా పశువైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ఇండియా మూమెంట్ 2017-2022 పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రైతులందరినీ ఈ పథకంలో భాగస్వామ్యం చేసి పంట యాజమాన్య పద్ధతులు పాటించడంతోపాటు ప్రతి ఒక్కరూ బీమా పథకం సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏవో శ్రీనివాస్, మాధవి, లావణ్య, ఆత్మ పథకం బీటీఎం సోమయ్య పాల్గొన్నారు.

యాదాద్రీశుడికి నిత్యారాధనలు



అష్టోత్తరంలో దీక్ష భక్తులు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీసమేతుడైన నరసింహుడిని సుప్రభాతంతో మేల్కొలిపిన పూజారులు పండితుల వేదమంత్ర పఠనాల మధ్య హారతిని నివేదించారు. బుధవారం వేకువజామున జరిగిన ఆ పర్వంతో నిత్యారాధనలు మొదలయ్యాయి. ప్రతిష్ఠాలయంలో ఉత్సవమూర్తులకు పాలతో అభిషేకం, తులసీ పత్రాలతో అర్చన జరిపాక మండపంలో నిత్యారాధనలు విశేషంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహుల నిత్యాకల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. విష్వక్సేన ఆరాధనతో నిర్వహించిన కల్యాణోత్సవంలో అలంకార మూర్తులను గజవాహనంపై అధిష్ఠింపజేసి సేవోత్సవాన్ని చేపట్టారు. మహామండపంలో సహస్రనామాలతో కొలుస్తూ అష్టోత్తరం నిర్వహించారు. అష్టోత్తరంలో పలువురు భక్తులు పాల్గొని ఆశీస్సులు పొందారు. సాయంత్రంవేళ అలంకార జోడు సేవోత్సవాన్ని శాస్త్రీయంగా నిర్వహించారు. భక్తులు పలువురు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనుబంధ శివాలయంలో శైవ ఆచారంగా నిత్యారాధనలు జరిగాయి.

బోసిపోయిన క్షేత్రం

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం బుధవారం బోసిపోయింది. క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తుల సంఖ్య తగ్గడంతో ఆలయంతోపాటు పరిసరాలు వెలవెలబోయాయి. గణేశ్ చవితి వేడుకలు జరుగుతున్నందున భక్తుల రాక సద్దుమణిగింది. దీంతో వ్యాపారులు దిగాలు చెందారు.

ఆదర్శలో ఆరు బయటే వంట



ఇమాంపేటలో ఆరుబయట వంట చేస్తున్న మహిళలు

- నిర్మాణానికి నోచుకోని గదులు
- ఇబ్బందులు పడుతున్న వంట ఏజెన్సీ కార్మికులు, విద్యార్థులు

ఫలితాల్లో, విద్యార్థుల ప్రవేశాల్లో ముందంజలో ఉంటున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు కొరవడుతున్నాయి. ఆయా బడుల్లో ప్రధానంగా మధ్యాహ్న భోజన వంట గదుల నిర్మాణం జరగక పోవడంతో ఇటు విద్యార్థులు, అటు వంట ఏజెన్సీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా వంట గదులు నిర్మించ లేదంటే పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవచ్చు.

– సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే

నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో తొమ్మిది, యాదాద్రిభువనగిరి జిల్లాలో ఆరు ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు 2013 జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. కానీ, వంట గదులు నిర్మించలేదు. రూ. కోట్లు వెచ్చించి భవనాలు నిర్మించిన అధికారులు వంటకు ఏర్పాట్లు చేయకపోవడం గమనార్హం. ఎక్కడో ఒకచోట దాతలు ముందుకు వస్తున్నా వారికి ప్రోత్సాహం అందించకపోవడంతో నిర్మాణాలు అసంపూర్తిగా మిగులుతున్నాయి. సూర్యాపేట మండలం ఇమాంపేట ఆదర్శ పాఠశాలల్లో నిర్మాణం అసంపూర్తిగా ఉండటం, లోతట్టు కావడంతో వర్షపు నీరు గదిలోకి వస్తోంది. ఇలాంటివి ఏదో ఒక సమస్య విద్యాలయాలను పీడిస్తోంది. పక్కా గదులు లేకపోవడంతో ఎండకు, వాన కురిసినప్పుడు, గాలులు వీచినప్పుడు ఏజెన్సీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వానొస్తే కట్టెలు తడిచి మంట సక్రమంగా మండక పొగ వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలుపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

కస్తూర్బాలోనూ..

కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను వంట గదులు సమస్య వేధిస్తోంది. ఇమాంపేట కస్తూర్బా పాఠశాలలో వంట గది లేకపోవడంతో గోడకు రెండు రేకులను ఏర్పాటుచేసుకొని వంట చేస్తున్నారు. వర్షం కురిసినప్పుడు నీరంతా రేకుల కిందికి వస్తోందని, వంట చేయటం వీలు కావటం లేదని కార్మికులు వాపోయారు. ఈ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో వంట గదికి స్థలం సరిపోవడం లేదు. దీంతో వంట గది మంజూరు చేయాలని పాఠశాల యజమాన్యం మరుగుదొడ్లకు గుంతలు తీసి పనులను ఆపారు. నిధులు మంజూరైతే వంట గది నిర్మిస్తామని ప్రిన్సిపల్ హుస్నేనా బేగం తెలిపారు.

ఆరు బయటే వంట

నీలమ్మ, ఇమాంపేట మధ్యాహ్నబోజన ఏజెన్సీ మహిళ



రోజు వందల మంది విద్యార్థులకు అన్నం, కూర, సాంబారు చేయాలి. వంట గది లేకపోవడంతో కట్టెలు తడిసి పోయాయి. సక్రమంగా మంట రాకపోతే అన్నం ఉడకదని రోజూ భయాందోళన చెందుతున్నాం. ఎండకు, వానకు తట్టుకుని ఆరుబయటనే గాలికి వంట చేయాల్సి వస్తోంది.

మంట చేయడానికి అర్ధగంట పడుతోంది

అలివేలు, ఇమాంపేట మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళ

వంట గది లేక గాలికి, ఎండకు, వానకు వంట చేయడానికి ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నో సార్లు అధికారులకు వంట గది నిర్మించాలని మొరపెట్టుకున్నాం. దాత మల్లికార్జున్‌రెడ్డి గది నిర్మించడానికి ముందుకు వచ్చారు. కొద్దిమొత్తంలో నిధులు తక్కువ పడటంతో పనులు ఆగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కట్టెలు తడిసిపోవడంతో మంట చేయడానికే అర్ధగంట సమయం పడుతోంది.

నిధులు మంజూరు చేశాం

సత్యనారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు

తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో వంట గదులు నిర్మించడానికి ఇటీవల నిధులు విడుదల చేశాం. రాష్ట్రంలోని 194 పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. ఒక్కొక్క పాఠశాలకు రూ. 2. 50 లక్షలతో వంట గదులను నిర్మిస్తాం. త్వరలోనే నిర్మాణాలను ప్రారంభిస్తాం.

నిధులు రాలేదు

వెంకటనర్సమ్మ, డీఈవో, సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలోని ఆదర్శపాఠశాలలో వంటగదుల నిర్మాణానికి నిధులు ఇంకా విడుదల కాలేదు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

జనవరి నాటికి ఇంటింటికీ నీరు



సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

(మొదటి పేజీ తరువాయి) సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్ష నిర్వహించారు. పనుల ప్రగతిని తెలుసుకున్నారు. మూడు జిల్లాల్లోని పరిస్థితి విడివిడిగా సమీక్షించారు. పనులు జరుగుతున్న తీరు, గుత్తేదారుల పరిస్థితి, పథకం అమల్లో ఆటంకాలను వారి నుంచి రాబట్టారు. పనులు అనుకున్న విధంగానే సాగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ముందుగా అనుకున్న గడువు కన్నా ఏడాదిన్నర ముందే పథకాన్ని రాష్ట్రమంతటా ప్రారంభించడానికి సంకల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాలు, డివిజన్లు, మండలాలు శరవేగంగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయని వివరించారు. వాటికనుగుణంగా ప్రజలకు అవసరమైన ప్రతిచోటా నూతన ఓహెచ్ఎస్ఆర్ సామర్థ్యం, పైపులైన్లు, అంతర్గత పైపులైన్ల దూరాలను పెంచేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి తండా, కాలనీకి సైతం నల్లాలు ఏర్పాటు చేయాలని కోరారు. పైపులైన్ల ద్వారా నీరందించే వెసులుబాటు ఉన్న చోట కూడా ట్యాంకులు మంజూరైతే వాటి నిర్మాణాన్ని నిలిపేయాలన్నారు. మిషన్ 2040ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా పనులు చేస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను తరచూ పరిశీలించేలా కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. గుత్తేదారులు, పథకాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులను నిశితంగా గమనిస్తూ.. పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి రోజువారీ నివేదికలు తెప్పించుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 60 నుంచి 70 శాతం పనులు పూర్తయినట్లు చెప్పారు. ఆయా జిల్లాల్లో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇసుకను ప్రభుత్వ పనులకు కేటాయించాలని సూచించారు. పులిచింతల ముంపు నిర్వాసితులకు నీరు అందించాలన్నారు.

రైతు సమాఖ్యల ఏర్పాటుకు చర్యలు

ఉమ్మడి జిల్లాలో త్వరితగతిన రైతు సమాఖ్యల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అందులో భాగంగా సీఎం వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. వచ్చే యాసంగి నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేల చొప్పున ఎరువుల కోసం సహాయం అందించే పథకానికి శ్రీకారం చుడతామన్నారు. రైతులే తమ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించుకునే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రైతుల సమస్యలను రైతులే పరిష్కరించుకునేలా వారిని బలోపేతం చేస్తామన్నారు. సీఎం ఇటీవలే రాష్ట్రస్థాయిలో రైతు సమన్వయ కమిటీని నియమించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కమిటీల ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమానికి సూర్యాపేట నుంచి నాంది పలకలన్నారు. మూడు జిల్లాల వ్యవసాయాధికారులు హరినాథ్‌బాబు, జ్యోతిర్మయి, నరసింహారావులతో ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించారు. రెవెన్యూ గ్రామస్థాయిలో 15 మంది, మండలస్థాయిలో 24 మంది, జిల్లాస్థాయిలో 24 మంది సభ్యులకు రైతు సమన్వయ కమిటీల్లో స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని పాలనాధికారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో జరిగే కమిటీల ఎంపికల్లో సామాజిక సమతుల్యత, పారదర్శకత పాటించేలా చూడాలని ఆదేశించారు.

రెవెన్యూ సదస్సులకు ఏర్పాట్లు చేయాలి..

ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలను ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన కార్యక్రమానికి సన్నద్ధం కావాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ఆధారంగానే గ్రామస్థాయిలో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. సమగ్ర రికార్డుల ప్రక్షాళన తర్వాత భూ యాజమానులకు కొత్త పాసు పుస్తకాలను అందజేయనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలోని రెవెన్యూ సిబ్బందితో సర్వే నిర్వహించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను ప్రభుత్వ పథకాల అమల్లో అగ్రపథంలో నిలిపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో డీఆర్వోలు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, డీఈలు పాల్గొన్నారు.

భూ దస్త్రాల ప్రక్షాళనే ధ్యేయం!

(మొదటి పేజీ తరువాయి) కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బంజరు, సాగుకు యోగ్యం కాని భూములకు ఈ పథకం వర్తించదని సర్కారు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అసలు సాగు భూమి ఎంత అనేది కింది స్థాయి అధికారులకే తెలుస్తుంది.. కాబట్టి ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)లను కూడా ప్రభుత్వం ఆహ్వానించింది. పథకం అమలు, ఇటీవల నిర్వహించిన సమగ్ర వ్యవసాయ భూ సర్వే రికార్డుల సవరణపైన ఈ సమావేశంలో విధి విధానాలు రూపొందించి అధికారులందరినీ ముఖ్యమంత్రి కార్యోన్ముఖుల్ని చేయనున్నారు. మరోవైపు రిజిస్ట్రేషన్లలో సంస్కరణలు తేవాలని కృతనిశ్చయంతో ఉన్న సర్కారు తహసీల్ కార్యాలయంలోనే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయమూ కొనసాగేలా విధి విధానాలు ఖరారు చేయొచ్చని సంబంధిత వర్గాలు 'ఈనాడు'కు వెల్లడించాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు లేని చోట స్థానిక తహసీల్దారే సబ్‌రిజిస్ట్రార్‌గా వ్యవహరించే ప్రణాళికకు ఈ సమావేశంలోనే తుదిరూపు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో బంజరు, పట్టా, సాగు భూముల సమస్త సమాచారాన్ని మూడు జిల్లాల కలెక్టర్లు సేకరించి సమావేశానికి సన్నద్ధమయ్యారు.

బాలుడిని వదిలి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు



తాండూరు,న్యూస్‌టుడే: ఎక్కడి నుంచో తీసుకువచ్చి ఆరేళ్ల బాలుడిని బస్‌స్టేషన్‌లో వదిలివెళ్లిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో జరిగింది. తాండూరు శిశుగృహ ప్రతినిధి నరేష్ తెలిపిన ప్రకారం.. కృష్ణ(5) అనే బాలుడు తాండూరు బస్‌స్టేషన్‌లో బిక్కుబిక్కుమంటూ తిరుగుతుండగా, గమనించిన ఓ వ్యక్తి బాలుడిని చేరదీసి ఊరు, పేరు, తల్లిదండ్రుల వివరాలు అడిగారు. తన పేరు కృష్ణ అని, తల్లి సరిత, తండ్రి రవి, ఊరు నాంపల్లి అని వివరించాడు. ఏ జిల్లా, నాంపల్లిలో ఎక్కడ ఉంటావని అడిగితే సరైన సమాధానం చెప్పలేదు. దీంతో చేసేదిలేక ఆ వ్యక్తి బాలుడిని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడి జేబులో ఉత్తరం లభించింది.. అందులో బాలుడిని అనాథాశ్రమంలో లేదా హాస్టల్‌లో చేర్పించి పుణ్యం చేసుకోవాలని కోరుతూ రాశారు. అయితే తాండూరు బస్‌స్టేషన్‌లో ఎవరు వదిలి వెళ్లారనే విషయంలో బాలుడి నుంచి సరైన సమాధానం రాలేదు. బాలుడిని పోలీసులు చేరదీసి, సంరక్షణకు తమకు అప్పగించారని నరేష్ తెలిపారు.

నేరడుగొమ్ములో ఓపెన్ ఎయిర్ జైలు

మూడు జిల్లాలకు ఇక్కడే ఏర్పాటు

నేరడుగొమ్ము(చందంపేట), న్యూస్‌టుడే: పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా చర్లపల్లి జైలుకు ప్రత్యామ్నాయంగా మూడు జిల్లాల కేంద్రంగా జైళ్లశాఖ ఏర్పాటుచేయనున్న ఓపెన్ ఎయిర్ జైలు తుది దశకు చేరింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల కోసం ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ క్షేత్రం (న్యూప్రిజనర్ అగ్రికల్చర్ కాలనీ)లో పాడి పరిశ్రమ, పండ్ల తోటలు, వనమూలికల పెంపకాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సర్వే నెం.299లో 289.12 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించారు. బుధవారం దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్ పెద్దమునిగల్ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్థల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ ఎయిర్ జైల్ నిర్మాణం తుది దశకు చేరిందని ఇందుకు రూ.50 కోట్లు నిధులు వెచ్చించే అవకాశం ఉంటుందన్నారు. గుర్తించిన భూమిని ప్రభుత్వ ఆదేశాల త్వరలోనే జిల్లా జైళ్లశాఖకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఇందుకు రెవెన్యూశాఖ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి భూముల హద్దులను గుర్తించి తుది జాబితాను త్వరలోనే సమర్పిస్తారని తెలిపారు. న్యూప్రిజనర్ అగ్రికల్చర్ కాలనీ ఏర్పాటుతో నేరడుగొమ్ము మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందనుందని తెలిపారు. ఆయన వెంట నేరడుగొమ్ము తహసీల్దార్ శంకర్, దేవరకొండ ఉప తహసీల్దార్ అర్షద్, సురేందర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు ఉన్నారు.



పెద్దమునిగల్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఆర్డీవో లింగ్యానాయక్

గువ్వల గుట్టలో మరో ప్రాణం పోయింది

(మొదటి పేజీ తరువాయి) పెట్టకపోవడంతో మరింత మంది ఈ వ్యాధి బారిన పడి దవాఖానాల చుట్టు తిరుగుతున్నారు. కాగా, కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందిన గువ్వలగుట్ట తండాకు చెందిన మేరావత్ లక్ష్మణ్(14) అంత్యక్రియలు బుధవారం ముగిశాయి. గ్రామానికి చెందిన మేరావత్ రతన్, నీలా దంపతుల నలుగురు సంతానంలో ఆఖరివాడైన లక్ష్మణ్ రెండేళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. వారం క్రితం పరిస్థితి విషమంగా మారడంతో గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తలిదండ్రులు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ లక్ష్మణ్ మంగళవారం రాత్రి చనిపోయాడు.



గ్రామాన్ని సందర్శించిన అధికారులు




గాల పుట్ట!

ఈ క్లిప్పింగ్‌లో ఇచ్చిన బాలుడే ఇప్పుడు చనిపోయాడు

అధికారుల బృందం సందర్శన

లక్ష్మణ్ మరణవార్త తెలుసుకున్న జిల్లా తాగునీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు, వ్యాధినిరోధక సంస్థ (ఐపీఎం) హైదరాబాద్ ప్రతినిధులు బుధవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని మంచినీటి జలాల నమూనాలను సేకరించడానికి వచ్చిన ఐపీఎం బృందానికి గ్రామంలో నీళ్లు దొరకడం లేదు. గ్రామంలో నాలుగు చేతిపంపులు ఉండగా.. వారం రోజుల క్రితం ఇవి మరమ్మతుకు గురయ్యాయని... అధికారులకు చెప్పినా స్పందించకపోవడంతో గత్యంతరం లేక వ్యవసాయ బోరుబావుల నుంచి నీళ్లను తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు వెల్లడించారు. నమూనాల సేకరణకు గ్రామం అంతా వెతికినా నీళ్లు దొరకకపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫ్ చీఫ్ వాటర్ అనలిస్ట్ డాక్టర్ అలివేలు మాట్లాడుతూ గువ్వలగుట్టతండా, దాని సమీపంలోని మంగలితండా వాసులు వినియోగిస్తున్న మంచినీటిని రెండు రకాలుగా పరీక్షలకు పంపుతున్నామని తెలిపారు. ఫిజికో కెమికల్, బ్యాక్టీరియా లాజికల్ పరీక్షల్లో వెలువడే లవణాల పరిణామాల శాతం ఎంత పరిమాణంలో ఉందో ప్రయోగశాలలో చూసి వాటి పూర్తి నివేదికను అధికారులతో పాటు స్థానిక సర్పంచికి పంపిస్తామని వెల్లడించారు. భూగర్భజలాల వినియోగం వల్ల మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ప్రాంతాలు దక్షిణాఫ్రికా దేశంలోని మూడు రాష్ట్రాల్లో ఉన్నాయని... ఇందుకు అంతర్జాతీయ స్థాయిలో ఓ ప్రయోగశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు.

దసరాకు దశ మారేనా...



యాదాద్రి విస్తరణపై గణేశుడి కినుక

నవరాత్రుల సందర్భంగా వ్యంగ్య కథనం

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే:

భూలోకంలో నవరాత్రోత్సవాలు ఎలా జరుగుతున్నాయో వీక్షిద్దామని మూసిక వాహనుడు అభిలషించారు. పనిలోపనిగా మహా దివ్యక్షేత్రంగా రూపొందుతున్న యాదాద్రికి చూసొద్దామని అనుకుని తన తల్లి అనుమతి పొందేందుకు విన్నవించారు. సరే వెళ్లు చిట్టి తండ్రీ.... నీతోపాటు ఆ చిట్టెలుకను తీసుకెళ్లమంటూ పార్వతీ మాత చెప్పారు. ఎన్నాళ్లీ ఎలుకతో తిరుగను... సోదితో విసిగిస్తుందని గణేశుడు మనసులో అనుకున్నా.. తల్లి మాటే శాసనమని పార్వతీపురం నుంచి ఏకదంతుడు ఏకశిఖర వాసుడి చెంతకు బయల్దేరారు. లోకసంచారి నారద మహర్షి.... మూషికంపై మేఘాలు దాటుతున్న లంబోదరుడిని చూసి గణనాథా ఏ కార్యంపై పయనమయ్యారని ప్రశ్నించారు. హర.. హర... విహారాని కని హాయిగా వెళ్తుంటే కలహ ప్రియుడు ఎదురయ్యాడని మూషికం మూలిగింది. ఎలాగూ తయారయ్యామని విశ్వఖ్యాతినొందేలా అభివృద్ధికానున్న యాదాద్రి పుణ్యక్షేత్రానికి వినాయకుడు చేరాడు.

తన జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఉత్సాహపడ్డారు. ఆ ఉత్సవాలతో సహా పంచనారసింహులనే కాకుండా తన తండ్రి ఆలయాన్ని సైతం చూడొచ్చని గణనాథుడు అనుకున్నారు. ఇక్కడికొచ్చాక బొజ్జగణపయ్యను స్వాగతించేవారు కరవయ్యారు. మాట్లాడేందుకు సమయం ఇవ్వడంలేదు. గమనించిన చిట్టెలుక ఏమిటిలా జరుగుతోందని తన స్వామితో అన్నాడు. నవరాత్రోత్సవాలు కదా స్థానికులు మండపాల చెంత, ఆలయోద్యోగులైతే మందిరాలలో బిజీబిజీగా ఉన్నారు కదా అని ఏకదంతుడు తన వాహన రాజును బుజ్జగించారు. వచ్చీ రాగానే మర్యాదల కోసం పాకులాడకుండా జరుగుతున్న అభివృద్ధి పనులను చూద్దామనుకున్నారు. బస చేద్దామని కాటేజీకోసం యత్నించగా ఫలించలేదు. ఏమీ చేయలేక తండ్రి నివాసానికి (శివాలయం) వెళ్దామంటే పునర్నిర్మాణం పేరిట ఆ ప్రాంగణాన్ని తొలగించారు. దీంతో చరమూర్తుల ఆలయంలోకి వెళ్లగా అక్కడ తన పుట్టినరోజు సంబరాలను మమ అనిపిస్తుండటంతో ఆదిపూజితుడు నివ్వెరపోయారు.

వైష్ణవ క్షేత్రం కదా అందుకోనేమో శివారాధనలు పేరుకే జరుగుతున్నాయి. మీ తల్లిదండ్రుల పట్ల ఆదరణ అంతంతే ఉందంటూ మూషికం స్వామి చెవిలో ఊదాడు. తనను మోయలేక కాబోలు చిట్టెలుక తాను ఆవేశపడేట్లు యత్నిస్తోందని స్వామి అనుకున్నారు. మూడురాత్రులు నిద్ర చేయాలని వచ్చాం కదా.. రామలింగేశ్వరుడితోపాటు ఉగ్రసింహుడి ఆలయాల విస్తరణ పనులను చూద్దామని ఎలుకను సముదాయించారు.

అనుమానమే స్వామీ..

తెల్లారాక గణేశుడు మూషికంతో యాదాద్రిలో జరుగుతున్న పనులను చూసి నివ్వెరపోయారు. చిట్టెలుక మాత్రం తన మనసులోని భావాలను స్వామితో పంచుకుంది.

దసరా అన్నారు ఇప్పుడేమో ఉత్సవాల్లోగా పూర్తవుతుందంటున్నారు. పనులను చూస్తే ఆ మాటలేవీ నిజమనిపించడంలేదు. అనుమానమే స్వామీ అంటూ మూషికరాజు తన మనసులోని మాటలను వినిపించింది. రాజగోపురాల్లో దక్షిణ దిశ, దివ్య విమాన గోపుర నిర్మాణాలు గోడెక్కలేదు... రక్షణగోడే పూర్తి కాలేదు. అలాంటపుడు మాడ వీధులు, నలువైపులా గోపురాల కట్టడాలు ఎలా జరుగుతాయన్నదే ఎలుక మాటల్లోని సందేహం. కొత్త ఆలయాల నిర్మాణమని పరమేశ్వరుడు, పంచనారసింహుల గర్భాలయాలను ఒంటరిగా మిగిల్చారని ఆ ఇద్దరు గుసగుసలాడుకున్నారు.

- ఆలయ దారులు అధ్వానమయ్యాయి. గతంలోని వసతులన్నీ కూల్చేశారు. బాలాలయానికి వెళ్లాలంటే ఆయాసం పుడుతోంది. ఇక శివుడి కోసం ఏర్పాటైన చరమూర్తుల గుడికి వెళ్లాలంటే కష్టమే. తాగునీటికి కటకటే. ఇలా భక్తులు మరెన్నాళ్లు బాధలు పడాలో తెలియని స్థితిపై తమ తిరుగు ప్రయాణంలో వినాయకస్వామి, మూషిక ఆళ్వారుడు మాట్లాడుకున్నారు. పనులతీరు పట్ల ఆయన కినుక వహించిన విషయాన్ని మూషికరాజు పార్వతీపురానికి వెళ్లాక పరమేశ్వరుడికి తెలిపారు.



పల్లే సీమలే దేశానికి పట్టుగొమ్మలు.. గ్రామీణుల చైతన్యంతోనే దేశ సమగ్ర ప్రగతి సాధ్యపడుతుందన్న మహాత్మా గాంధీ మాటలను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు ఈ విద్యార్థులు. తాము చదివే పట్టణానికి సమీపంలోని గ్రామాలను ఎంపిక చేసుకుని ఆయా గ్రామాలను సందర్శిస్తూ అక్కడి ప్రజల్ని పర్యావరణ పరిరక్షణపై చైతన్య పరుస్తున్నారు. తమ వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు.

-మిర్యాలగూడ,న్యూస్‌టుడే:

పచ్చని మొక్క.. పర్యావరణానికి వేగుచుక్క..

- సైన్సుక్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మొక్కలు పెంపకం • ర్యాలీలతో ప్రచారం



గ్రామంలో మొక్కలు మోసుకుని వెళ్తున్న విద్యార్థులు



ఎంపీపీ చేతుల మీదుగా గూడూరు గ్రామంలో హరితహారం చేపడుతున్న విద్యార్థులు(దాచిన చిత్రం)

మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు మూడేళ్లుగా సైన్సు క్లబ్‌గా ఏర్పడి తమదైనశైలిలో కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతిఏటా పట్టణంలోని ఆయా వార్డుల్లో మొక్కలు నాటడం ట్రీగార్డులు ఏర్పాటు చేస్తుండగా ఈఏడాది తమ సేవలను సమీప గ్రామాలకు విస్తరించారు. పాఠశాల విద్యార్థులంతా హరితహారం కార్యక్రమాన్ని మండలంలోని గూడూరులో చేపడుతూ తమదైన శైలిలో మొక్కలు నాటి గ్రామీణ ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు. పాఠశాల విద్యార్థులంతా కలిసి వెళ్లి గ్రామంలోని అన్ని వీధుల్లో మొక్కలు నాటి వాటికి రక్షణ ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ తాము నాటిన మొక్కలను పరిరక్షించేలా చూడాలని కోరుతున్నారు. తక్కువ నీటితో పెరిగే రకం మొక్కలను ఎంపిక చేసుకుంటున్న విద్యార్థులు స్థానికులను బాధ్యత తీసుకునేలా చూస్తున్నారు. మరోవైపున గ్రామాల్లో ప్రచార ర్యాలీలు చేపడుతున్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించేలా ర్యాలీల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. ఎక్కడో పుట్టి పెరుగుతున్న తాము గ్రామాలకు వచ్చి మొక్కలు నాటుతున్నందున ఆయా గ్రామాల వారు కూడా కనీస బాధ్యతగా వ్యవహరించాలని కోరుతున్నారు. నెలలో ఒక గ్రామం పర్యటించేలా విద్యార్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సైన్సుక్లబ్‌లో సభ్యులుగా ఉన్న విద్యార్థులు తమ పొదుపుతో గతేడాది, ఈ ఏడాది మొక్కలకు ట్రీగార్డులను అమర్చారు. విద్యార్థుల చొరవను గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై అవగాహన

-కెకె జయరాజన్, ప్రధానోపాధ్యాయుడు



సైన్సుక్లబ్ ద్వారా గ్రామాల్లో పర్యటించటంతో విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలపై అవగాహన కలుగుతుంది. మొక్కలు నాటి గ్రామీణులను చైతన్య పరుస్తున్నారు. ప్రతినెల ఒక ప్రాంతానికి వెళ్లేలా విద్యార్థులు ప్రణాళికలు చేస్తున్నారు. వారి ఆలోచనలను గుర్తించి పాఠశాల తరపున ప్రోత్సాహం అందిస్తున్నాం.



మోత్కూరు వాసవి క్లబ్ ద్వారా పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం



కుట్టుమిషన్లు, విద్యార్థులకు పళ్లాలు అందజేసిన దాతలు

చేతులు కలిపి చేయూత

వాసవి, వనితా క్లబ్‌ల సేవలు.. పేదల ఉపాధికి బాటలు

మోత్కూరు, న్యూస్‌టుడే: పేదప్రజలకు చేయూతనిచ్చి, వారి జీవన గమనానికి తోడ్పాటునందుస్తున్నాయి మోత్కూరులోని వాసవి, వనితా క్లబ్‌ల సేవలు. ఓ పక్కన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, మరోపక్క జాతీయ పర్వదినాలలో తమవంతు సహకారాన్ని అందిస్తున్నారీ ఆర్యవైశ్యులు. వ్యాపారమే లక్ష్యంగా చేసుకుని కాలం వెల్లదీసే వీరు వాసవిక్లబ్‌ల ద్వారా పురుషులు, వనతా క్లబ్‌ల ద్వారా మహిళలు సమాజసేవలో మమేకమవుతున్నారు. లాభాపేక్షలో కొంత స్వచ్ఛంద సేవలకు వెచ్చిస్తున్నారు.



వృద్ధులకు చేయూతనిస్తున్న క్లబ్ ప్రతినిధులు

మోత్కూరు వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో...

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన వాసవిక్లబ్, వనతా క్లబ్‌లను 2010లో మోత్కూరులో ఏర్పాటు చేశారు. 62 మంది పురుష, 30 మంది మహిళా సభ్యులతో ఈ క్లబ్‌లు సేవా కార్యక్రమాలను చేపడుతున్నాయి.

- ప్రతీ సంవత్సరం ఒక ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్టీలు పల్లాలు, గ్లాసులు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీబాక్స్‌లు తదితరాలు అందిస్తూ విద్యావ్యాప్తికి సహకరిస్తున్నారు.
- మహిళాదినోత్సవాలు, ఇతర జాతీయ పర్వదినాల సందర్భంగా పేద మహిళలకు 50కి తగ్గకుండా చీరలు పంపిణీ చేస్తున్నారు. పలు రంగాలలోని మహిళలను సన్మానిస్తున్నారు.
- జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, వర్ధంతితో పాటు ఇతర జాతీయ నాయకుల పేరున రోగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి, నివాళులర్పిస్తున్నారు.
- పేద మహిళలను గుర్తించి వారి జీవనోపాధిని మెరుగు పరిచేందుకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు ఇతర ఉపకరణాలు అందిస్తున్నారు.
- వినాయకచవితి, స్థానిక దేవాలయాల వద్ద జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు.
- గురుపూజోత్సవం, ఇంజనీర్స్‌డే, జర్నలిస్ట్‌డే తదితర ప్రత్యేక దినోత్సవాల సందర్భంగా ఆయా రంగాలలో విశేష కృషిచేసిన వారిని గుర్తించి సన్మానిస్తున్నారు.
- మహిళలు ప్రత్యేకంగా ఆలయాల్లో కుంకుమార్చనలు, గోసంరక్షణ పూజలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారు.
- సామాజిక చైతన్యం నింపేందుకు వ్యక్తిత్వవికాస నిపుణులు గంపా నాగేశ్వర్ మరికొందరిచే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.
- అనాథలను గుర్తించి బియ్యం, నూతన వస్త్రాలు తదితరాలను అందిస్తున్నారు.
- మోత్కూరులో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీర్చుతున్నారు.

పేదలకు సేవ చేయాలని...

-ఇరుకుల్ల రాంబాబు, జిల్లా ఛైర్మన్, వాసవి క్లబ్ మోత్కూరు



ఎప్పుడూ వ్యాపారం, ఇతర వ్యాపకాలతో గడపకుండా పేదలకు సేవ చేసేందుకు ఆర్యవైశ్యులను సంఘటితం చేస్తున్నాం. స్వచ్ఛంద సేవలు అందించేందుకు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వాసవిక్లబ్, వానితాక్లబ్‌ల ద్వారా ఓ ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు పూనుకుంటున్నాం.

జిల్లా గవర్నర్ ప్రణాళికతో...

-సోమ వెంకన్న, వాసవీక్లబ్ మాజీ అధ్యక్షుడు, మోత్కూరు



వాసవిక్లబ్, వనితాక్లబ్‌లకు జిల్లా గవర్నర్ క్యాలెండర్ ఈవెంట్స్ ప్రకారం నిర్దేశించే సేవా కార్యక్రమాలను చేసి, అవార్డులు కూడా అందుకుంటున్నాం. సేవా కార్యక్రమాలతో క్లబ్‌ల మధ్యన పోటీ ఉంటుంది. ఈ పోటీలో నిలవాలంటే అధిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి. అలా తమ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుంది.

సామాజిక సేవలో...

-వీరవెల్లి ప్రవీణ్‌కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు, మోత్కూరు



క్లబ్‌లోని సభ్యులచే సేవా కార్యక్రమాలకు విరాళాలు పోగు చేస్తాం. వారి పేరుతోనే ఆ కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఎవరి హయాంలో వారు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పోటీ పడుతున్నాం. మా చేతనైనన్ని కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సేవ చేయాలని కృషి చేస్తున్నాము.

మహిళల్ని సేవారంగం వైపు మళ్లించాలని...

-దామెర స్వాతి, వనితాక్లబ్ అధ్యక్షురాలు, మోత్కూరు



మహిళలు వంటింటికే పరిమితం కారాదని, వారిని సేవా రంగంవైపు మళ్లించాలని వనితాక్లబ్‌లో చేర్పించాం. మహిళలతో ప్రత్యేకంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటి మహిళలకు చేయూతనందిస్తున్నాం. మాలో మేమే ఆర్థిక వనరులు సమీకరించుకుని ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మహిళలు కూడా స్వచ్ఛంద సేవాల్లో తీసిపోరని నిరూపిస్తున్నాం.

జీవనోపాధి దొరికింది...

-బుక్క అంజమ్మ, మోత్కూరు

మోత్కూరు వాసవి, వనితాక్లబ్ వారు ఉచితంగా కుట్టుమిషన్ అందించారు. నిరుపేదను. ఈ కుట్టుమిషన్‌తో జీవనోపాధి దొరికింది. శ్రమించి పనిచేసుకుంటున్నాను. కుట్టుమిషన్ అందించిన వాసవి, వనితా క్లబ్‌ల వారికి రుణపడి ఉంటాను.



గ్రైండర్‌తో ఉపాధి...

-గట్టు కోమలత, అడ్డగూడూరు

మోత్కూరు వాసవి, వనితా క్లబ్ వారు ఉచితంగా గ్రైండర్ అందించారు. దీన్ని నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నాను. మేము పేదలం. దీని ద్వారా మా కుటుంబానికి కొంత ఉపశమనం దొరికింది. క్లబ్ వారు అందించిన సాయాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటున్నాం.





ఆధునిక సేద్యం... అధిక లాభం

చక్కటి ఆదాయం పొందుతున్న రైతులు

గుర్రంపోడు, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక వ్యవసాయం ఎక్కడో పెద్ద రైతులకే అందుబాటులో ఉందనుకుంటే పొరపాటే అవుతుంది. ఎకరం, రెండెకరాలు ఉన్న సన్న, చిన్నకారు రైతులు కూడా ఆధునికతను జోడించి కూరగాయల సాగులో చక్కని ఫలితాలు సాధించి ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం కూరగాయల సాగు తక్కువగా ఉండటంతో మార్కెట్లో కూరగాయల ధరలు కూడా మండిపోతున్న సంగతి తెలిసిందే. దీంతో రైతులు కూడా కూరగాయల సాగు వైపు పలువురు రైతులు ఆసక్తిని కనబరుస్తున్నారు. కాని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా నష్టం వస్తుందని, నిత్యం కూలీలతో పని ఉంటుందన్న భయంతో వెనుకడుగు వేస్తున్నవారూ లేకపోలేదు. సాధారణ పద్ధతుల్లో సాగు చేసిన రైతులు వచ్చిన నష్టాలను తట్టుకోలేక ఆధునిక విధానాల వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. మల్చింగ్, తుంపర్ల సేద్యం, బిందు సేద్యం, పందిరి సేద్యం వంటి విధానాలపై సాధారణ రైతులూ ఆసక్తితో ముందడుగు వేస్తున్నారు. నల్గొండ జిల్లాలో అధికశాతం రైతులు దొండసాగులో పందిరి విధానాన్ని అనుసరిస్తున్నారు. కాని రైతులు అంతా ఒకే కూరగాయను ఎంచుకోవటంతో డిమాండ్ తగ్గి ఇటీవల దొండ రైతులు నష్టాలను చవి చూశారు. కానీ అదే పందిరిసాగులో బీర, కాకర సాగుచేసిన రైతులు ఆశించిన లాభాలను పొందుతున్నారు. గుర్రంపోడు మండలంలో కొందరు రైతులు తాము అవలంబిస్తున్న సేద్య విధానాలతో ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

మల్చింగ్ విధానంలో కాకర, బీర సాగుచేస్తున్న మద్ది మాధవరెడ్డి

గుర్రంపోడు మండలం కాచారం గ్రామానికి చెందిన మద్దిమాధవరెడ్డి తన వ్యవసాయభూమిలో అర ఎకరం కాకరతోట, ఎకరం బీరతోట పందిరి పద్ధతిలో సాగుచేశారు. మల్చింగ్ విధానంలో విత్తనాలు నాటడంతో మొక్కలు ఆరోగ్యంగా పెరిగినట్లు తాము గుర్తించామని రైతు మాధవరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం అర ఎకరంలో కాకరతోట సాగు చేసినట్లు చెప్పిన మాధవరెడ్డి బీరతోటను నాటేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యంగా, ఏపుగా పెరిగే కూరగాయల మొక్కలకు త్వరగా తెగుళ్ల సోకే ప్రమాదం ఉండదని పేర్కొన్నారు. దీనివల్ల పురుగుమందుల కొనుగోళ్లు తగ్గినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలు చాలా తగ్గినా దిగుబడి గణనీయంగా ఉండటంతో నష్టాల సమస్య లేదని చెప్పారు.





కాకరతోట సాగుచేస్తున్న రైతు మద్ది మాధవరెడ్డి

చిన్న రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు.

-పెరిక వెంకటేశం, ప్రాంతీయ ఉద్యాన అధికారి

గతంలో పెద్దరైతులు మాత్రమే ఆధునిక సాంకేతిక కొత్త పద్ధతుల వైపు ఆసక్తి చూపేవారు. కాని ప్రస్తుతం చిన్న రైతులు ఎంతోమంది కొత్తగా వస్తున్న విధానాలపై ఆసక్తి చూపుతున్నారు. వారికి తాము తగినంత అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అందాల్సిన సహకారమూ అందించేందుకు కృషి చేస్తున్నాం.

తీగ పందిరిలో బీరసాగు చేస్తున్న చిట్టిబాబురెడ్డి

గుర్రంపోడు మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన పోరెడ్డి చిట్టిబాబురెడ్డి తన వ్యవసాయక్షేత్రంలో ఎకరం భూమిలో పందిరివేసి బీరతోట సాగు చేస్తున్నారు. అందులో బీరను మల్చింగ్ విధానంలోనే నాటి సాగు చేస్తున్నట్లు చిట్టిబాబురెడ్డి వెల్లడించారు. పందిరి వేయటం వల్ల బీర తీగ చెట్లు ఆరోగ్యంగా పెరుగుతున్నాయని, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటోందని చెబుతున్నారు. పెట్టిన పెట్టుబడికి తగినంతగా దిగుబడి వస్తోందని, తద్వారా తన కుటుంబ అవసరాలకు తగినట్లు ఉపాధిని పొందుతున్నట్లు చెబుతున్నారు. తాను నిత్యం పనిలోనే నిమఘ్నమవుతానని తద్వారా కూలీల కొరతగా ఉన్నా ఇబ్బంది పెద్దగా లేదని చెప్పారు. రోజుకు రెండు క్వింటాళ్ల బీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు.



బీర పందిరి కింద రైతు చిట్టిబాబురెడ్డి

తుంపర్ల, బిందుసేద్యంలో పిల్లి ప్రభాకర్

గుర్రంపోడుకు చెందిన పిల్లిప్రభాకర్ సుమారుగా 15 ఏళ్లుగా కూరగాయల సాగుపైనే జీవనం సాగిస్తున్నాడనటంలో సందేహం లేదు. అర ఎకరం బత్తాయితోట ఉన్నా ఆయన దృష్టి అంతా తన ఎకరంన్నర భూమిలో సాగుచేసే కూరగాయలపైనే ఉంచుతాడు. రెండుమూడేళ్ల క్రితం వరకూ సాధారణంగానే కూరగాయలు సాగుచేసిన ప్రభాకర్ ప్రస్తుతం తాను సాగుచేసే వంగ, బెండ కూరగాయల తోటలకు తుంపర్ల, బిందుసేద్యం అమలుచేస్తున్నాడు. గతంలో కన్నా ఈవిధానంలో సాగు చేయటం వల్ల సాగునీటి వనరులు తక్కువగా ఉన్నా కూరగాయలకు సరిపోతున్నాయని, దిగుబడి కూడా గణనీయంగా పెరిగిందని ప్రభాకర్ చెప్పారు. ఎరువులు, పురుగుమందులు కూడా కూలీలతో పని లేకుండా తానే బిందు సేద్యం ద్వారా అందిస్తున్నానని వెల్లడించారు.



గుర్రంపోడులో బిందుసేద్యంతో వంగ సాగుచేస్తున్న పిల్లి ప్రభాకర్

మదర్ డెయిరీ రైతులకు
రాయితీ వర్తింపజేయాలి

పానగల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విజయ డెయిరి రైతులకు లీటరుకు రూ.4చొప్పున ఇస్తున్న రాయితీని



మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న నార్మాక్స్ ఛైర్మన్ గుత్తా తదితరులు

మదర్ డెయిరీ రైతులకూ వర్తింపజేయాలని నార్మాక్స్ ఛైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు బుధవారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. నల్గొండ- రంగారెడ్డి జిల్లాల పరిధిలో పాడి రైతుల సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళుతున్నామని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాలకవర్గ సభ్యులు గంగుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

హాలియా న్యూస్‌టుడే: విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలు రావడంతో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తిని సస్పెండ్ చేస్తూ బుధవారం జిల్లా విద్యాధికారి ఏలే చంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి తరిరాము తెలిపారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండా కృష్ణమూర్తి గత మూడేళ్లుగా హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. గత కొద్దికాలంగా తమ పట్ల ప్రధానోపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఈనెల 29న తమకు, జిల్లా విద్యాధికారికి విద్యార్థినులు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థినుల ఫిర్యాదు మేరకు ఏపీ సీసీఏ రూల్స్ 1991ప్రకారం, విద్యార్థినుల ఫిర్యాదుల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తిని డీఈవో సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయులు ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులు ఇక నిర్భయంగా విద్యనభ్యసించవచ్చని తెలిపారు. తమపట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులెవరైనా ఉంటే విద్యార్థినులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు నిర్భయంగా చదువుకునేలా విద్యాశాఖ పక్షాన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై విద్యార్థులు చేసిన ఆరోపణలపై త్వరలోనే విచారణ కమిటీ వేస్తారని తెలిపారు.

పాఠశాలను సందర్శించిన చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు ఈ నెల 29న ఎంఈవోకు ఫిర్యాదు చేయడంతో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు చెందిన సభ్యులు చిట్టి, రేవతిలు పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు.

సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం: 500.00 అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల: నిల్
కుడి కాల్వద్వారా నీటి విడుదల:నిల్
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల: నిల్
సాగర్ జలాశయానికి నీటిరాక: 907 క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం: 786.00 అడుగులు
శైలం జలాశయానికి నీటిరాక : నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల : 686 క్యూసెక్కులు
సాగర్ జలాశయం నుంచి
పూర్తి నీటి విడుదల : 907 క్యూసెక్కులు

డిండి.. భూసేకరణే మొండి..

★ భూముల ఇచ్చేందుకు నిరాకరిస్తున్న రైతులు
★ నష్టపరిహారం రూ.15 లక్షలకు పెంచాలని డిమాండ్

చింతపల్లి, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాలకు సాగు నీరందించేందుకు చేపట్టిన డిండి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తున్నా.. అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. భూ సేకరణ ప్రధాన సమస్యగా మారింది. నల్గొండ జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్నగూడ(చర్లగూడెం), కిష్టారాయనిపల్లి, గొట్టిముక్కుల, సింగరాజుపల్లి, చింతపల్లి గ్రామాల్లో ఐదు జలాశయాలను నిర్మించేందుకు తెరాస ప్రభుత్వం రూ.6,190 కోట్లను కేటాయించింది. 2015 జూన్ 12న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మర్రిగూడ మండలంలోని శివన్నగూడలో పైలాన్‌ను ఆవిష్కరించారు. కిష్టారాయనిపల్లి, శివన్నగూడలో పనులు ప్రారంభమవగా.. చింతపల్లిలో నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి.



చింతపల్లిలో త్వరలో కనుమరుగు కానున్న వ్యవసాయ భూములు



చింతపల్లిలో గత నెలలో నిర్వహించిన సమావేశంలో నష్టపరిహారం పెంచాలని కోరుతున్న రైతులు

అడుగడుగునా అవాంతరాలు : ఐదు జలాశయాల ఏర్పాటుకు వ్యవసాయ రైతులకు చెందిన వేలాది ఎకరాల పట్టా భూములు అవసరం అవుతున్నాయి. స్థిరాస్తి వ్యాపారంతో ధరలు పెరిగాయని వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదు. గ్రామాల్లో ఎకరం భూమి రూ.15 లక్షలు విలువ చేస్తున్నదని ప్రభుత్వం తక్కువ నష్టపరిహారం చెల్లించేందుకు ముందుకు వస్తోందని రైతులు చెబుతున్నారు. డిండి ఎత్తిపోతలను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం టెండర్లను పిలిచి, భూముల కోసం నోటిఫికేషన్‌నూ విడుదల చేసింది. నష్టపరిహారం విషయం కొలిక్కి రాకపోవడంతో పనులకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.

నష్టపరిహారం పెంచాలని డిమాండ్ : దేవరకొండ మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో నిర్మించే జలాశయానికి చింతపల్లి మండలంలోని అనాజీపురం నుంచి 207 ఎకరాలు, హోమంతాలపల్లిలో 142 ఎకరాల భూమి అవసరం. చింతపల్లిలో నిర్మించే 0.91 టీఎంసీల సామర్థ్యం ఉన్న జలాశయానికి చింతపల్లిలో 1,142 ఎకరాలు, మల్లారెడ్డిపల్లిలో 210 ఎకరాలు, నసర్లపల్లిలో 183 ఎకరాల భూములు అవసరం. శివన్నగూడలో 12 టీఎంసీల సామర్థ్యం, కిష్టారాయనిపల్లిలో ఆరు టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే జలాశయం వల్ల వేలాది ఎకరాలు ముంపునకు గురికానున్నాయి. ఈ రెండు జలాశయాల కింద 2.50లక్షల ఎకరాలు, చింతపల్లి జలాశయం కింద 50వేల ఎకరాలకుపైగా భూములు సాగులోకి రానున్నాయి. శివన్నగూడ, కిష్టారాయనిపల్లి జలాశయాలకు అవసరమైన భూములకు ప్రభుత్వం ఎకరానికి రూ.4.15 లక్షల నష్టపరిహారం చెల్లించింది. చింతపల్లిలో నిర్మించే జలాశయానికి అదే నష్టపరిహారం ఇస్తే తీసుకునేది లేదని, మార్కెట్ ధరకు అనుగుణంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై ఉన్న చింతపల్లిలోని భూములకు ఎకరానికి రూ.15 లక్షల నుంచి రూ.కోటి వరకు ధర పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. రోడ్డుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములకు ప్రభుత్వం ఎకరానికి రూ.4.15 లక్షల నష్టపరిహారం ఇస్తే తీవ్రంగా నష్టపోతాయని రైతులు పేర్కొంటున్నారు. ఎకరానికి కనీసం రూ.15లక్షల వరకు పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలోనూ రైతులు పలు డిమాండ్లు లేవనెత్తారు. నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో తెలపకుండా పనులు చేపట్టవద్దంటూ అడ్డుకుంటున్నారు. దీంతో పనులు ముందుకు సాగటం లేదు.

ఎకరానికి రూ.15 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

ఎరుకల వెంకటయ్యగౌడ్, రైతు, చింతపల్లి



చింతపల్లిలో నిర్మిస్తున్న జలాశయంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.15 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. సౌర విద్యుత్తుకు ఏర్పాటుకు పనికిరాని భూములనూ ఇక్కడ రూ.10 లక్షలకు పైగా వెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నారు. ముంపు భూములకు ఎకరానికి రూ.4.15 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామంటే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేము.

భూములు కోల్పోతే రైతుల పరిస్థితి ఎలా

యాదయ్య, రైతు, నసర్లపల్లి

చింతపల్లి జలాశయం నిర్మిస్తే భూములు మొత్తం మునిగిపోనున్నాయి. ఎకరానికి రూ.4.15 లక్షలు చెల్లిస్తే తీవ్రంగా నష్టపోతాం. మార్కెట్‌లో ధరలు పెరిగినందున ఇతర ప్రాంతాల్లో మళ్లీ భూములు కొనుగోలు చేయటం కష్టం. భూములు కోల్పోతే రైతులు కూలీలుగా మారుతారు. నష్టపరిహారం పెంచాల్సిన అవసరం ఉంది.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

రమేష్‌కుమార్, డిండి ఎత్తిపోతల పథకం ఈఈ

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చింతపల్లిలో నిర్మించే జలాశయంలో భూములు కోల్పోతున్న రైతుల నష్టపరిహారం విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. రైతులతో ఇప్పటికే పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేశాం. నష్టపరిహారం పెంచితే భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. ఇతర ప్రాంతాల కంటే ఎక్కువ నష్టపరిహారం అడుగుతున్నారు. జలాశయం నిర్మాణానికి ఇప్పటికే నోటిఫికేషన్ వచ్చింది. ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి అంగీకరిస్తే పనులు ప్రారంభిస్తాం.

ప్రజల ప్రాణాలను పణంగా పెట్టొద్దు: తెదేపా

ఆలేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం తగదని తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి అన్నారు. ఆలేరులో బుధవారం జరిగిన అఖిలపక్షం సమావేశంలో మాట్లాడారు. హైదరాబాదు-వరంగల్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆర్‌యూబీల నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. ఆలేరు, వంగపల్లి గ్రామాల సమీపంలో ఆర్‌యూబీలను నిర్మించక పోవడంతో తరచూ ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ రెండు ప్రాంతాలలో ఆర్‌యూబీలను నిర్మించని పక్షంలో జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టాలకు అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆర్‌యూబీల నిర్మాణం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 7న ఆలేరులోని జీడికల్ ఎక్స్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై మహాధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అఖిలపక్షం నాయకులు అయిలి సత్తయ్య, ఆరె రాములు, జూకంటి పౌలు, చెక్క వెంకటేశ్, సీహెచ్ అమరేందర్‌రెడ్డి, మామిడాల నర్సింహులు, పసుపునూరి వీరేశం, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండ్రు శోభారాణి

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి తెరాస ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా పరిషత్ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలో రూ.32లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల 1 నుంచి 9 వరకు అన్ని గ్రామాల్లో రైతు సమాఖ్యల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వాంకుడవత్ రవినాయక్, జడ్పీటీసీ సభ్యుడు జటావత్ హరినాయక్, ఎంపీడీవో మమతాబాయి, తహసీల్దార్ దేవదాస్, ఏసీ మెహన్‌రెడ్డి, ఏపీఎం విజయలక్ష్మి, పీఆర్ఏఈ జీవన్ సింగ్, సింగిల్ విండో ఛైర్మన్ దొంతం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాలునాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

తెరాస పాలనలో దక్షిణ తెలంగాణకు అన్యాయం: సీపీఎం

పానగల్, న్యూస్‌టుడే: జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలకు సాగునీరందించే ఎస్ఎల్‌బీసీ నక్కలగండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను పూర్తిచేయకుండా ప్రభుత్వం దక్షిణ తెలంగాణ ప్రాంతాలకు తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు. సర్కారుకు ముందు చూపు లేకపోవడంతో నాగార్జునసాగర్‌లో నీరు లేక తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయని చెప్పారు. తాగునీరందించాలని సీపీఎం ఆధ్వర్యంలో సాగర్ డ్యామ్‌పై ఆందోళన చేస్తే అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలో కనగల్, ఉదయసముద్రం, అయిటిపాముల రిజర్వాయర్లలో నీరు లేక 600 గ్రామాల ప్రజలు తాగునీటి కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. భూముల సర్వే పేరుతో తెరాస నాయకులకు పెత్తనం అప్పగించేందుకు గ్రామీణ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, డబ్బికార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

అటు తగ్గింపు.. ఇటు పెంపు

జిల్లా దాహం తీర్చేందుకు ఏఎమ్మార్పీ నుంచి ఉదయసముద్రానికి నీటి విడుదల



విడుదలవుతున్న నీరు



★ పుట్టంగండి అత్యవసర మోటార్ల వద్ద పరిస్థితిని తెలుసుకుంటున్న సీఈ సునీల్, అధికారులు

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే

నల్గొండ జిల్లా వాసుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బుధవారం ఏఎమ్మార్ ప్రాజెక్టు ఉన్నతాధికారులు ప్రాజెక్టు ప్రధాన కాల్వ నుంచి ఉదయసముద్రానికి నీటిని విడుదల చేశారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఎగువ నుంచి వరదలు లేకపోవడంతో జంటనగరాలకు ప్రత్యామ్నాయంగా సింగూరు నుంచి నీటిని తీసుకుని ఏఎమ్మార్పీ నుంచి జిల్లాకు తాగు నీటినివ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈమేరకు ప్రాజెక్టు సీఈ సునీల్ ఉదయం ప్రాజెక్టు అప్రోచ్ కెనాల్ వద్ద అత్యవసర మోటార్ల ద్వారా నీటి లభ్యతను స్థానిక ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. కాల్వలో జలమండలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం అక్కంపల్లి జలాశయం నీటిమట్టాన్ని పరిశీలించారు. సాయంత్రం ఘనపురం స్టేజీ సమీపంలోని ప్రధాన కాల్వపై గేట్లు ఎత్తి ఉదయసముద్రానికి 200 క్యూసెక్కుల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రధానకాల్వ ద్వారా జిల్లా తాగునీటి అవసరాలకు విడుదల చేస్తున్న నీటిని రైతులు పంటలకు వినియోగించకుండా స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణానదిలో తీవ్రంగా నీటి కొరత నెలకొన్నందున ఈ నీటిని కేవలం తాగు అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాల్సి ఉందన్నారు. తాగునీటి అవసరాలకు నీటిపారుదలశాఖ తరఫున ఈఎన్‌సీ మురళీధర్‌రావు ఇటీవల మరో రెండు టీఎంసీల కోసం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు లేఖ కూడా రాశారని చెప్పారు. ఎగువ ప్రాజెక్టులు ఆలమట్టి, ఉజ్జయినిలలో ఇటీవల వరదలు ఆశాజనకంగా ఉన్నాయని, నీటిమట్టం పెరిగితే నీటి విడుదల కొనసాగిస్తామని వెల్లడించారు. ముందుగా ఆయన అప్రోచ్‌కెనాల్‌లో అత్యవసర మోటార్ల నుంచి 780 క్యూసెక్కులతో పుట్టంగండి రెండుమోటార్లతో ఏకేబీఆర్‌కు నీటిని విడుదల చేపడుతున్నామన్నారు. ఇక్కడి నుంచి 350 క్యూసెక్కుల నీటిని మాత్రమే జంటనగరాల తాగునీటి కోసం కోదండాపురం నీటిశుద్ధి ప్లాంటకు విడుదల చేస్తున్నామని చెప్పారు. మరో రెండుమూడు రోజులలో అక్కంపల్లి జలాశయం నీటిమట్టం పెరగగానే ఉదయసముద్రానికి నీటివిడుదల పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఈ హమీద్‌ఖాన్, ఈఈలు కె.కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డీఈలు నర్సింగ్‌రాజ్, చక్రపాణి తదితరులు ఉన్నారు.

జంటనగరాలకు 175 క్యూసెక్కుల తగ్గింపు

కృష్ణానదిలో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో జంటనగరాలకు నీటిని సరఫరా చేసే కోదండాపురం నీటిశుద్ధి ప్లాంటుకు బుధవారం ఉదయం నుంచి 175 క్యూసెక్కుల నీటిని తగ్గించారు. జంటనగరాలకు సింగూరు నుంచి నీటిని తీసుకోవాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇక్కడి నుంచి సరఫరా అయ్యే 525 క్యూసెక్కులలో కేవలం 350 క్యూసెక్కులు మాత్రమే జంటనగరాల తాగునీటికి విడుదల చేస్తున్నారు. దీంతో జలమండలి అధికారులు కోదండాపురంలో మూడు దశలలో ఒక దశను నిలిపివేసి కేవలం 180 ఎంజీడీల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఈ కారణంగా పుట్టంగండి నుంచి విడుదలయ్యే 800 క్యూసెక్కుల నీటిలో కొంత నీటిని ఏకేబీఆర్‌లో నిల్వచేసి నీటి మట్టం పెంచి జిల్లాకు వినియోగించనున్నారు.

కాల్వల వద్ద పటిష్ఠ బందోబస్తు

ప్రధాన కాల్వనుంచి జిల్లా తాగునీటి అవసరాల కోసం విడుదలవుతున్న నీరు వృథా కాకుండా జిల్లా యంత్రాంగం పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసింది. ఇందుకు సాయంత్రం జిల్లా పరిపాలనాధికారి గౌరవ్‌ఉప్పల్ నీటిపారుదల, పోలీస్, రెవెన్యూ అధికారులతో ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లింక్‌కెనాల్, ప్రధానకాల్వపై గుర్తించిన డిస్ట్రిబ్యూటరీల వద్ద నీరు వృథా కాకుండా అధికారులు పోలీసులను ఏర్పాటు చేశారు. ఇందుకు ముందస్తుగా ఆయా డిస్ట్రిబ్యూటరీల వద్ద మట్టి కట్టలతో తూములకు నీరు చేరకుండా చూస్తున్నారు.

నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

మూడు రోజులుగా వేధిస్తున్న అంతర్జాలం సమస్య

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి నల్గొండ జిల్లాలో రిజిస్ట్రేషన్ల శాఖలో అంతర్జాలం (ఆన్‌లైన్) పనిచేయని కారణంగా మూడు రోజులుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో భూముల క్రయవిక్రయదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



నల్గొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో..

రాష్ట్ర స్థాయిలోనే ఈ సమస్య తలెత్తడంతో ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన రోజునే మ్యుటేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ చెబుతున్నప్పటికీ కనీస సౌకర్యాలు లేక స్టాంపుల అమ్మకాలు కూడా జరగని పరిస్థితులు నెలకొన్నాయని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు బ్యాంకుల్లో సంబంధింత శాఖకు చెందిన సర్వర్ ఓపెన్ కాకపోవడం వల్ల కొనుగోలుదారులు చలానా కట్టలేకపోతున్నారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో రోజుకు 500కు పైగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయి. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా రూ.2 కోట్లకు పైగా ఆదాయం నిలించిపోయింది. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

తిప్పి పంపుతున్నారు..



శ్రీనివాస్‌గౌడ్, నార్కట్‌పల్లి

భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా కేంద్రంలోని కార్యాలయం చుట్టూ మూడు రోజులుగా తిరుగుతున్నాను. ఆన్‌లైన్ పనిచేయడం లేదని.. సిబ్బంది లేరంటూ తిప్పి పంపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలి.



ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

పానగల్, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘాల ఐకాస నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఐకాస ఛైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వైఖరి సరికాదన్నారు. స్నేహపూరిత ప్రభుత్వం అంటూనే తమకు తీవ్రంగా నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యువిటీ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించిన వ్యక్తుల వారసులకు కుటుంబ పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయిదేళ్లు ప్రజాప్రతినిధిగా ఉంటున్న వారికి రూ.వేలు పింఛను చెల్లిస్తున్నారని.. దాదాపు 30ఏళ్లకు పైగా ప్రభుత్వ సర్వీస్‌లో ఉంటున్న ఉద్యోగులకు పెన్షన్ విధానంలో ఎందుకు తేడాలు చూపిస్తున్నారని ప్రశ్నించారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, ఎం.శ్రవణ్‌కుమార్, జి.మోహన్‌రావు, శ్రీనివాసమూర్తి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విశ్వేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు సీహెచ్ నర్సింహాచారి, టి.రమాదేవి, ఎల్‌బీశాస్త్రి, రాంబాబు, వి.రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అలుగుపోస్తున్న అడ్లూరు చెరువు

శాలిగౌరారం ప్రాజెక్టు అలుగుపోస్తుడడంతో వరదనీరు దిగువన ఉన్న అడ్లూరు చెరువులోకి చేరడంతో చెరువు పూర్తి నిండి అలుగుపోస్తుంది. ఈచెరువు కింద సుమారు 500 ఎకరాలకు వ్యవసాయానికి సాగునీరందనుంది. అలుగుపోస్తుండడంతో అలుగునీరు మాధారం చెరువు లోకి చేరుతుందడడంతో ఈ చెరువు సైతం నిండనుంది. దీంతో ఈప్రాంతం నీటితో కళకళలాడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అడ్లూరు(శాలిగౌరారం), న్యూస్‌టుడే



జలకళ సంతరించుకున్న అడ్లూరు చెరువు

Junior Inter
STUDY PLAN
Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాల్, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.


ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
- గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పుక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!


- **డి. శ్రీలత,** హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

- **మా.శ్రీ. రాజు,** పాల్వంచ

చిలిపి ప్రశ్న




తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


- **ఆర్. శ్యామల,** హైదరాబాద్

కవలలేరి?


a


b


c


d


దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డ, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

1
2
3
4
5
6

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది



ప్రశ్న: హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
- టి. రజని, దేవరపల్లి

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: రాయగలరా: 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey ... Season

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

అండర్-19 జిల్లా వాలీబాల్, ఖో ఖో జట్ల ఎంపిక

మిర్యాలగూడ అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో 19ఏళ్ల లోపు విభాగంలో వాలీబాల్, ఖో ఖో జిల్లా జట్ల ఎంపిక పోటీలను బుధవారం మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. క్రీడా పోటీలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.హనుమంతరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా అన్ని క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఎంపికైన జట్లు త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు. క్రీడలతో క్రమశిక్షణ ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఇంటర్మీడియట్ కళాశాలల నుంచి సుమారు మూడు వందల మంది క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొన్నట్లు క్రీడల నిర్వహణ కార్యదర్శి బిక్కునాయక్ తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు ధనరాజ్, అనుముల మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి అధ్యాపకులు సంజీవరెడ్డి, హేమ్లానాయక్, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఐఈవో హనుమంతరావు, తదితరులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్‌డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

ఎస్వీబీసీ (టీటీడీ)

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి టీవీ

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

తెలంగాణలో ఖరీఫ్‌లో పత్తిని ప్రధాన పంటగా లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. జూన్ మొదటి పక్షం నుంచే ఈ పంటను విత్తుకున్నారు. ప్రస్తుతం పైరు పలు దశల్లో ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో పత్తి పైరుపై తొలి దశలో ఆశించేచీడపీడలతో నష్టం ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణ, ఎరువుల వాడకం వివరాలను నిర్మల్ జిల్లా భైంసా వ్యవసాయ సహాయ సంచాలకుడు అమరేశ్‌కుమార్ వివరించారు.

★ ఇటీవలి వర్షాలకు నేలలో తేమ పెరిగి, మొక్కలు వడలిపోతున్నాయి. నల్లరేగడి భూముల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీనిని అధిగమించేందుకు తోటలో వర్షపు నీరు నిల్వకుండా చూడాలి. ఒక లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ గాని, 2 గ్రాములు రిడోమిల్ గాని కలిపి మొక్కల వేర్లు తడిచేలా మొదళ్ల వద్ద పిచికారి చేయాలి.

రసంపీల్చే పురుగులు..

★ చేలో పేనుబంక ఆశించిన మొక్కలు 10-20 శాతం, పచ్చదోమలు ఆకుకు 2, తెల్లదోమలు


మొక్క కాండంపై పిండినల్లులు

20, తామర పురుగులు ఆకుకు 10 ఉంటే పంటకు అధికంగా నష్టం వాటిల్లుతుంది. తొలి దశలో రసంపీల్చే పురుగుల వల్ల అధికంగా నష్టం వాటిల్లుతుంది. అలాంటి పైర్లకు కాండం పూత అవసరం. పైరు 20, 40, 60 రోజులకు కాండం పూత ఆచరించాలి. ఒక పాలు మోనోక్రొటోఫాస్ లేదా మిథైల్ డెమటాన్, నాలుగు పాళ్లు నీరు లేదా ఒక పాలు ఇమిడాక్లోప్రిడ్ 200 ఎస్.ఎల్, 20 పాళ్లు నీరు కలిపిన ద్రావణాన్ని మొక్కల లేత కాండంపై పూత పూయాలి. అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రొటోఫాస్ 1.5 మి.లీ. లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. లీటరు నీటికి వంతున కలిపి పిచికారి చేయాలి.

★ పిండి పురుగులు లేత ఆకులు, కొమ్మల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఇవి ఆకులపై విసర్జించిన పదార్థంపై మసి తెగులు వ్యాపించి మొక్కలు వడలిపోతాయి. ఈ పురుగుల నివారణకు గట్లపైన, అడవి బెండ, పార్థీనియం, చిలుకముక్కుఆకు వంటి కలుపు మొక్కలను తొలగించాలి. పిండి పురుగులు ఆశించిన మొక్కలను నాశనం చేయాలి. పురుగుల విసర్జితాలపై నల్ల చీమలు ఆశిస్తాయి. చీమల ఉనికి ఆధారంగా పిండి పురుగులు ఆశించినట్లు సులభంగా గుర్తించవచ్చు. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మిథైల్ పెరాథియన్ 2 మి.లీ. లేదా ట్రయిజోఫాస్ 2 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు + 0.5 మి.లీ శాండోవిట్, లీటరు నీటికి వంతున కలిపి చేతిపంపుతో పిచికారి చేయాలి.


పేనుబంక ఆశించిన మొక్క

★ అధికంగా బీటీ రకాలనే సాగు చేసినందున రసంపీల్చే పురుగులు మినహా మిగతా చీడపీడల ఉధృతి తక్కువగానే ఉంది. 10 కిలోల వేపగింజల పొడిని రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు దీని కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే రసంపీల్చే పురుగులు పైరు దరిచేరవు.

దిగుబడి పెంచే చర్యలు

★ పైరు 90-100 రోజుల వయసులో మొక్కల లేత చిగుర్లను తుంచి వెయ్యాలి. దీనివల్ల పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూత, కాత అధికంగా వస్తుంది. చిగుర్లపై పెట్టిన శనగపచ్చ పురుగుల గుడ్లు నశించి పైరుపై పురుగుల ఉధృతి తగ్గుతుంది. పత్తిలో కంచె పంటలు, ఆకర్షక పంటలు, అంతర పంటల సాగుతో పురుగులను చాలా వరకు అరికట్టవచ్చు.

★ చాలా మంది రైతులు ప్రస్తుతం భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వేస్తున్నారు. భాస్వరాన్ని దుక్కిలోనే వేయాలి. పైపాటుగా భాస్వరాన్ని వేస్తే ఎరువు వృథా అవుతుంది. ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను మాత్రమే పైపాటుగా వేయాలి. యూరియాతో కలిసి ఉన్న పొటాష్‌ను కూడా ఎరువులో పోషకాల మోతాదును సరిచూసి పంటకు పైపాటుగా వేయవచ్చు.

– న్యూస్‌టుడే, కుంటాల

మట్టి ప్రతిమలతో పర్యావరణానికి మేలు

నీలగిరి, న్యూస్‌టుడే: మట్టి ప్రతిమల వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి అన్నారు. బుధవారం బండారు గార్డెన్‌లో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ఠించిన వారిని ప్రోత్సహించేందుకు చర్లపల్లికి చెందిన 'ది విపస్య' పాఠశాల యాజమాన్యం తరఫున ఒక్కొక్కరికి రూ.3016 చొప్పున నగదు బహుమతులను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవ సమితి సభ్యులు చైతన్యం తీసుకురావటంతో పట్టణంలో మట్టివిగ్రహాలు ఈసారి బాగా పెరిగాయని చెప్పారు. ఈఏడాది 20 మందికి నగదు బహుమతులు అందజేశారు. ఉత్సవాల ఏర్పాట్ల కోసం మున్సిపాలిటీ నుంచి ప్రతి వార్డుకు రూ.50 వేల చొప్పున కేటాయించి పనులు చేయిస్తున్నామని చెప్పారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్, భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి, శాంతి సంఘం కార్యదర్శి చిన వెంకట్‌రెడ్డి, పాదూరి మోహన్‌రెడ్డి, వేదాంతం రామకృష్ణ, పల్లెబోయిన శ్యాంసుందర్, దైవాదీనం, బొడ్డుపల్లి శ్రీనివాస్, భువనగిరి దేవేందర్, మాతంగి అమర్, మంగారెడ్డి, కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ నాగరాజు, మొరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులకు నగదు బహుమతి అందజేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి తదితరులు

వరుసగా ఒక్కొక్కరిపై వేటు

★ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫీజుల దుర్వినియోగంపై చర్యలు

★ తాజాగా మరో ఉద్యోగి సస్పెన్షన్

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 2009 నుంచి 2013 వరకు విద్యార్థుల ఫీజుల దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల్లో ఒక్కొక్కరిపై ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులపై వేటు పడిన విషయం విదితమే. తాజాగా అప్పట్లో ఇక్కడి సూపరింటెంట్‌గా పనిచేసి పదోన్నతిపై ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న చక్రవర్తికి ప్రభుత్వం సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేసినట్లు సమాచారం. అప్పట్లో ఇక్కడి పనిచేసి పదోన్నతిపై ప్రస్తుతం పక్క జిల్లాలోని జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు సంబంధించిన ఆర్డర్ పత్రం జిల్లా ఇంటర్ విద్యాశాఖకు అందినట్లు తెలుస్తోంది. ఇతనికి సైతం అధికారులు నేడో, రేపో సస్పెన్షన్ ఆర్డర్ అందజేయనున్నారు. వీరితో పాటు ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్ సైతం త్వరలో సస్పెన్షన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం.



నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

చిత్తశుద్ధితో పనిచేయాలి

పానగల్, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు వచ్చిందని.. దాన్ని నిలబెట్టుకునేందుకు అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని మహిళ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతల వరలక్ష్మి అన్నారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. మోడల్ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ వల్ల లబ్ధిదారుల సంఖ్య పెరిగిందని తెలిపారు. ఐసీడీఎస్ పీడీ బీపీ పుష్పలత మాట్లాడుతూ కార్పస్ ఫండ్‌తో శిశుగృహ పిల్లలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం అందించే సౌకర్యాన్ని కలెక్టర్ కల్పించారని చెప్పారు. పెరుగుతున్న పిల్లల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరో శిశుగృహను మంజూరు చేశారన్నారు. జడ్పీ సభ్యులు మొగుళ్ల శ్రీనివాస్, నీలా, ఆమ్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ పుష్పలత

నల్గొండ వన్‌టౌన్, న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సొమ్ము పక్కదారి పట్టకుండా చూడాలని సంక్షేమ శాఖల అధికారులకు సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ప్రేమలత అన్నారు. బుధవారం జడ్పీ సీఈవో ఛాంబర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పిల్లలకు అందిస్తున్న వస్తువులు పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, వాటిని నివారించాలని సూచించారు. వార్డెన్లు అందుబాటులో ఉండడం లేదని, పిల్లలకు ఏ అసౌకర్యం కలిగినా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని చెప్పారు. 2016-17 ఆర్థిక సంవత్సరం రుణాలు పంపిణీ చేస్తున్నామని, గ్రామసభలు నిర్వహించి 2017-18 రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను కొనసాగిస్తున్నామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరోత్తమరెడ్డి తెలిపారు. బీసీ కళాశాల వసతిగృహాలకు దరఖాస్తులు పెరిగిపోతున్నాయని ఆమేరకు రాష్ట్రస్థాయి అధికారులకు ప్రతిపాదనలు పంపించామని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి లక్ష్మణాచారి తెలిపారు. జడ్పీ సీఈవో హనుమా నాయక్, సభ్యులు పద్మ, రాధ, హఫీజా తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు: ఎస్పీ

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సెప్టెంబర్ 3న జరిగే గణేశ్ నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు చేశామని ఎస్పీ ఎన్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, కట్టంగూరు మండలం దుగినెల్లి చెరువు వద్ద జరిగే నిమజ్జన ఏర్పాట్లు, వల్లభరావు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో 5,262 విగ్రహాలు ప్రతిష్ఠించారని చెప్పారు. నల్గొండ పట్టణంలో 127 సీసీ కెమెరాలు అమర్చామన్నారు. డీఎస్పీ సుధాకర్, సీఐలు ఆదిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

నాణ్యతా ప్రమాణాలు పెంచాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులు శ్రమించాలని విద్యాశాఖ అదనపు సంచాలకుడు పీవీ శ్రీహరి అన్నారు. ఆయన బుధవారం ఆకస్మికంగా చౌటుప్పల్ బంగారుగడ్డలోని మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు. మండల పరిధిలోని పాఠశాలల పరిస్థితులపై ఎంఈవో బోనగిరి రాములుతో సమీక్షించారు. విద్యార్థుల సంఖ్య, పాఠ్య పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన గణాంకాలను పరిశీలించారు. లింగోజీగూడెంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నించి వారి విద్యాస్థాయిని పరీక్షించారు. విద్యార్థులు చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఎలా చేయగల్గుతున్నారని పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉత్తమ విద్యనందించి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలని సూచనలిచ్చారు.